ప్రజాహితమే మా అభిమతం

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

WWW.SAKSHYAM.COM

హైదరాబాద్
సోమవారం, 17 మార్చి 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 75
పేజీలు: 08 | వెల: రూ.2:00



## నేటి నుంచే రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల స్వీకరణ

- పథకం కింద 5లక్షల మంది లబ్ధిదారులకు రాయితీలు
- గరిష్ఠంగా రూ.3 లక్షల వరకు రుణాలు

తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యువతకు రాజీవ్ యువ వికాసం పథకం కింద స్వయం ఉపాధి రుణాలు మంజూరు చేసేందుకు ఈ నెల 17 నుంచి దరఖాస్తులు ప్రారంభంకానున్నాయి. ఈ పథకానికి దరఖాస్తుల స్వీకరణ కోసం సంక్షేమ

మిగతా 2 లో..



## కాంగ్రెస్ పార్టీ దళిత వ్యతిరేక పార్టీ

- ఆర్యవైశ్యుల వ్యతిరేక పార్టీ
- పొట్టి శ్రీరాములు, ఎన్టీఆర్ పేర్లను తొలగిస్తారా?..
- బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు

తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరును తొలగించడం పై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్రంగా

మిగతా 2 లో..




# ఇప్పటి వరకు ఇంటర్వెల్ మాత్రమే

- కేసీఆర్ మొత్తం చిట్టా విప్పుతా
- కేసీఆర్‌ను అసెంబ్లీకి రావాలి
- ప్రాజెక్టులపై చర్చ జరపాలి
- బీఆర్ఎస్ నేత హరీష్ రావు పిల్లకాకి
- ప్రాజెక్టులు కట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమే..
- పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం
- ఆర్థిక వనరులు పెంచి. పేదలకు అండగా నిలుస్తాం
- సంక్షేమ పథకాల అమలులో రాజీ పడేదే లేదు
- స్టేషన్ ఘనపూర్ ప్రజాపాలన సభలో సీఎం రేవంత్
- జనగామ జిల్లాలో సీఎం పర్యటన
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**ఎమ్మెల్యేగా జీతభత్యాలు తీసకుంటున్న వ్యక్తి తన బాధ్యతలు నెరవేర్చటం లేదని రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. 15 నెలలుగా రూ.16 లక్షల జీతభత్యాలు తీసుకున్న వ్యక్తి అసెంబ్లీకి మాత్రం రావట్లేదని, ప్రజల సొమ్మును జీతభత్యాలుగా తీసుకునే వ్యక్తి ప్రజల కోసం అసెంబ్లీలో సూచనలు ఎందుకు చేయటం లేదని, ఉద్యోగం చేయకుంటే, విధులకు వెళ్లకుంటే ఎవరికైనా జీతం వస్తుందా, తన అనుభవాన్ని ప్రజల కోసం ఎందుకు ఉపయోగించటం లేదని అని ప్రశ్నించారు.**

బీఆర్ఎస్ నేత హరీష్ రావు పిల్లకాకి అని, అసలు మనిషి కేసీఆర్‌ను అసెంబ్లీకి వచ్చి ప్రాజెక్టులపై చర్చ జరపాలని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఛాలెంజ్ చేశారు. కేసీఆర్ చేసిన పాపల చిట్టా అసెంబ్లీలో చెప్ప%ా% ఇప్పటి వరకు జరిగింది కేవలం ఇంటర్వెల్ మాత్రమే. అసెంబ్లీ సమావేశాలు పూర్తయ్యేలోగా కేసీఆర్ మొత్తం చిట్టా విప్పుతా 'కృష్ణా నది నీటిపై లక్షా 81వేల కోట్లు కేసీఆర్ ప్రాజెక్టుల నిర్మాణం కోసం వాడారు. లక్ష కోట్లు పెట్టి నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్లలోనే కూలిపోయింది. రిపేర్లు చేయాలంటే ప్రభుత్వానికి భారీ మొత్తంలో ఖర్చు అవుతుంది. అది కాళేశ్వరం కాదు, కూలేశ్వరం ప్రాజెక్టు. కేసీఆర్ ప్రాజెక్టులు కట్టారని పెద్ద మాటలు చెబుతున్న హరీష్ రావు తాటిచెట్టంతా పెరిగాడు కానీ ఆయన మెదడులో ఆవకాయ అంత తెలివితేటలు లేవు. శ్రీరాం సాగర్, శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టులు ఎవడు కట్టాడో చెప్పాలి' అన్నారు.జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్‌లో రూ.800 కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభించిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అనంతరం ప్రజా పాలన సభలో పాల్గొని ప్రసంగించారు. 'జూరాల, భీమా, నెట్టెంపాడు, కోయిల్ సాగర్, దేవాదుల, ఇందిరా సాగర్, రాజీవ్ సాగర్ ప్రాజెక్టులను కట్టించి, మొదలుపెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వం కాదా. తెలంగాణ ప్రభుత్వం కోటి 56 లక్షల టన్నుల మెట్రిక్ టన్నుల వరి పండించాం. హరీష్ రావు (పిల్లకాకులు)లతో నాకేంటి. అసలైన ఆయన కేసీఆర్ నే చర్చకు రావాలని, ఆయననే రమ్మని ఛాలెంజ్ విసిరారు. శ్రీరాంసాగర్, నాగార్జున సాగర్, శ్రీశైలం, జూరాల, భీమా, నెట్టెంపాడు, రాజోలి బండ డైవర్షన్ స్కీమ్ మీద మాట్లాడుతారా.. అసెంబ్లీకి వచ్చి చర్చిస్తే మేం ఏం చేశామో తెలుస్తుంది.2023 ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తల దెబ్బ రుచిచూశారు. కేసీఆర్ ప్రభుత్వం నుంచి 58 లక్షల రూపాయల జీతం తీసుకున్నారు. అధికారం పోతే ప్రజల్లో ఉ ఒడదా, ప్రజల మధ్య తిరగడా. ఆయన అనుభవాన్ని ప్రజల కోసం ఎందుకు వాడరు. జీతం ఇచ్చే యజమానిగా అడుగుతున్న.. జీతం తీసుకుని కేసీఆర్ పనికి ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. జీతం తీసుకుంటున్న కేసీఆర్ ఫాం హౌస్ లో నిద్రపోతే

మిగతా 2 లో..

# శాంతి వైపే భారత్ అడుగులు

- పాక్‌తో శాంతికి యత్నిస్తే ద్రోహం, విద్వేషాలను కళ్లజూశాం
- దాయాదుల పోరుపై ప్రధాని ఆసక్తికర వ్యాఖ్యలు
- చిన్న నిప్పురవ్వ కూడా అహింసకు దారి తీస్తుంది
- గుజరాత్ అల్లర్లపై మోదీ సంచలన వ్యాఖ్యలు



పాకిస్తాన్‌తో శాంతి చర్చల కోసం భారత్ గౌరవపూర్వకంగా ప్రయత్నాలు చేసిన ప్రతిసారీ ద్రోహం, విద్వేషమే ప్రతిఫలంగా లభించాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. ద్వైపాక్షిక సంబంధాల బలోపేతం దిశగా ఇరుదేశాలు కొత్త అధ్యాయాన్ని మొదలు పెట్టాలనే గొప్ప సంకల్పంతో 2014లో ప్రధానిగా ప్రమాణం చేసే వేళ నాటి పాక్ ప్రధాని నవాజ్ షరీఫ్‌ను ఆహ్వానించానని ఆయన గుర్తు చేసుకున్నారు. కనీసం ఇప్పటికైనా శాంతి మార్గాన్ని పాక్ ఎంచుకుంటుందని మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు.

ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలికే మార్గం యుద్ధ భూమి ద్వారా కాకుండా చర్చల ద్వారా సాధ్యమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఆయన ఆదివారం అమెరికాకు చెందిన ప్రముఖ పాడ్‌కాస్టర్ లెక్స్ ఫ్రిడ్‌మాన్‌తో ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. సాయంత్రం ప్రసారం అయిన ఈ ఇంటర్వ్యూలో ఉక్రెయిన్-రష్యా యుద్ధం, శాంతి చర్చలు, గ్లోబల్ పాలిటిక్స్ వంటి అంశాల మీద ఆయన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. మూడేళ్లుగా కొనసాగుతున్న ఈ యుద్ధాన్ని ముగించేందుకు ఉక్రెయిన్, రష్యా దేశాలు

## నేటి నుంచే 'రైసినా డైలాగ్'

- 125 దేశాల ప్రతినిధుల రాక
- సదస్సును ప్రారంభించనున్న ప్రధాని

భారత్ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే 'రైసినా డైలాగ్' సదస్సును ప్రధానమంత్రి నరేంద్రమోదీ సోమవారం ఢిల్లీలో ప్రారంభించనున్నారు. దీనిలో 125 దేశాల ప్రతినిధులు పాల్గొననున్నారు.

మిగతా 2 లో..



## 9 నెలల తర్వాత సునీతా విలియమ్స్ ముఖంలో ఆనందం

- ఐఎస్ఎస్ లో చిక్కుకుపోయిన సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్
- భూమికి తిరిగి వచ్చేందుకు 9 నెలలుగా నిరీక్షణ
- ఎట్టకేలకు ఐఎస్ఎస్ ను చేరుకున్న డ్రాగన్ వ్యోమనౌక



మనం కాసేపు ఏదైనా పని చేస్తేనే బోర్ ఫీలవుతుంటాం. ఒంటరిగా ఉంటే ఆ విసుగు మరింత ఎక్కువగా ఉ ఒటుంది. పాపం... అమెరికా వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ ఏకంగా 9 నెలల పాటు మూడో మనిషి లేకుండా గడపడం ఎంత దుర్భరమో చెప్పలేం. ఓ అంతరిక్ష మిషన్ కోసం రోదసిలోని ఐఎస్ఎస్ కు వెళ్లిన సునీతా, విల్మోర్... వారిని తిరిగి తీసుకువచ్చే

మిగతా 3 లో..

# దేశంలో తొలి కవచ్ ఎక్సలెన్స్ సెంటర్

- సికింద్రాబాద్‌లో ఏర్పాటుకు ప్రధాని నిర్ణయం
- తెలంగాణకు తలమానికంగా కవచ్ సెంటర్
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెల్లడి
- ఏబీసీడీలు తెలియకుండా స్టాలిన్ కేంద్రంపై యుద్ధం
- స్టాలిన్ పై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు



దేశంలో తొలి కవచ్ ఎక్సలెన్స్ సెంటర్‌ను దక్షిణ మధ్య రైల్వే విభాగంలో ఏర్పాటు చేయాలని నరేంద్ర మోదీ నిర్ణయించారు. సికింద్రాబాద్‌లో కవచ్ సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ సెంటర్ ఏర్పాటు కానుంది. ఈ సెంటర్ తెలంగాణకు తలమానికంగా నిలవబోతుందనీ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. తమిళనాడు ముఖ్యమంత్రి ఏం కే స్టాలిన్ పై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఏబీసీడీలు కూడా తెలియకుండా స్టాలిన్ కేంద్రంపై యుద్ధం చేస్తానంటున్నారని ఎద్దేవా చేశారు. తమ రాజకీయ ప్రయోజనాల కోసం, వచ్చే ఎన్నికల్లో లబ్ధి కోసం తమిళ ప్రజలతో పాటు దక్షిణాది రాష్ట్రాల వారిని రెచ్చగొడితే చూస్తూ ఊరుకునేది లేదన్నారు. ఈ ప్రాంత ప్రజలు చాలా చైతన్యవంతంగా ఉన్నారని, ఏ విషయంపై ఎలా వ్యవహరించాలో వారికి తెలుసని కిషన్ రెడ్డి అన్నారు. బేగంపేట రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు ప్రారంభించిన అనంతరం కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఏ రాష్ట్రాలపై సైతం హిందీ భాషను బలవంతంగా రుద్దాలని చూడలేదని పేర్కొన్నారు. కానీ ఎన్నికల కోసం తమిళ ప్రజలను స్టాలిన్ రెచ్చగొడుతున్నారు. దక్షిణాది ప్రజలను సైతం స్టాలిన్ రెచ్చగొడితే రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం అన్ని భాషలను ఆదరిస్తుందని.. ఏ రాష్ట్రం వారికి వారి మాతృభాష మీద

మిగతా 2 లో..

## రుణమాఫీపై గోబెల్స్ ప్రచారం

- ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి
- సీఎం రేవంత్ రెడ్డిపై హరీష్ రావు విమర్శలు



తెలంగాణ శాసనసభ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసత్యాలు ప్రచారం చేస్తున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు తీవ్రంగా విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ డేటాను నమ్ముకుంటే, సీఎం రేవంత్ మాత్రం డర్టీ ట్రిక్స్ నమ్ముకున్నారని ఆరోపించారు. ఎలాంటి తప్పు చేయకున్నా జగదీశ్ రెడ్డిని ఏకపక్షంగా సస్పెండ్ చేయడం దారుణమని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడిన భాషపై హరీశ్ రావు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. సీఎం బూతులకు జీఎస్టీ వేస్తే రాష్ట్ర ఖజానా మొత్తం సరిపోదని ఎద్దేవా చేశారు. కేసీఆర్ చావును కోరుకున్న రేవంత్, ఆ తర్వాత మాట మార్చి బీఆర్ఎస్ ను అన్నానని చెప్పడం సిగ్గుచేటన్నారు. గతంలో ప్రతిపక్ష నేతగా ఉన్న జానారెడ్డిని కేసీఆర్ ఎప్పుడూ గౌరవంగా సంబోధించేవారని గుర్తు చేశారు. రుణమాఫీపై రేవంత్ ప్రభుత్వం

మిగతా 3 లో..

# సంపాదకీయం

## జమిలి ఎన్నికలపై తేలాల్సి ఉంది

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల రెండో సెషన్ సోమవారం నుంచి జరుగనున్నది. ఈ సమావేశంలోనే పలు కీలక అంశాలు చర్చకు రానున్నాయి. ఇప్పటికే పలు అంశాలపై విపక్షాలు ఆందోళన చేస్తున్న నేపథ్యంలో వాటిని పార్లమెంట్ వేదికగా చర్చకు పట్టుబట్టే అవకాశం ఉంది. ప్రధానంగా జనగణన, అందులోనే కులగణన చేపట్టాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. జనగణన చేపట్టేందుకు ఇప్పటికే అధికార బిజెపి సానుకూల సంకేతాలు ఇచ్చింది. అయితే కులగణకు మాత్రం ససేమిరా అంటోంది. దేశంలో కులచిచ్చు రగల్చడం సరికాదని బిజెపి వాదిస్తోంది. నిజానికి ఇప్పుడున్న కాలంలో ఇంకా కులాల కుంపట్లు పట్టుకుని వేలాడుతా మంటే కుదరదు. తెలంగాణ, బీహార్‌లో కులగణన చేసినా పెద్దగా ఒరిగిందేమీ లేదు. కులాల ఓట్లను పొందేందుకు కాంగ్రెస్ ఆడుతున్న డ్రామా తప్ప మరోటి కాదు. మరో ముఖ్య విషయం నియోజకవర్గాల పునర్విభజన అంశం. దీనిపై స్పష్టత రావాల్సి ఉంది. .నాభా ఆధారంగా నియోజకవర్గాల గణన చేస్తే తాము నష్టపోతామని దక్షిణాది రాష్ట్రాలు గగ్గోలు పెడుతున్నాయి. సీట్లు తగ్గవని అంటున్న బిజెపి..ఏ సీట్లు తగ్గవో స్పష్టంగా చెప్పడం లేదు. ఇప్పటికే తమిళనాడు సిఎం స్టాలిన్ దీనిపై యుద్ధం మొదలు పెట్టారు. దక్షిణాది రాష్ట్రాల సిఎంలకు లేఖలు రాసారు. తగ్గిన జనాభా కారణంగా నియోజకవర్గాల కుదింపు కుట్రలు జరుగు తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. తాజాగా దానికి కొనసాగింపుగా తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి కూడా పల్లవి అందుకున్నారు. సీట్ల తగ్గింపు జరగదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అంటున్నారు. అయితే ఉత్తరాదితో పోలిస్తే దక్షిణాదిలో కూడా సీట్లు పెరుగుతాయా లేదా అన్నది బిజెపి స్పష్టం చేయడం లేదు. ఈ క్రమంలో సోమవారం నుంచి జరిగే పార్లమెంట్ సమావేశాల్లో ఇది విపక్షాలకు ప్రధాన ఎజెండా కానుంది. జనగణన, నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ల అమలు వంటివి రానున్న ఒకటి రెండు సంవత్సరాల్లో పూర్తి చేయాలని బిజెపి పట్టుదలగా ఉంది. ఆ తరవాత జమిలి ఎన్నికలకు వెళ్లేలా ప్రణాళిక సిద్దం చేస్తున్నట్లు రాజకయీా వర్గాల్లో చర్చ సాగుతోంది. ఈ సమావేశాల్లోనే జమిలి ఎన్నికలపై కీలక నిర్ణయం తీసుకుంటారా లేదా అన్నది తేలాల్సి ఉంది. ఇప్పటికే జమిలి ఫీవర్ పట్టుకుంది. జమిలి ఎన్నికలు జరిపి తీరుతామన్న పట్టుదలలో మోడీ ప్రభుత్వం ఉంది. ఇది ప్రజాస్వామ్యానికి విఘాతం అని విపక్షాలు ఇప్పటికే వాదిస్తున్నాయి. ఎందుకంటే వారికి నిరంతర ఎన్నికల ప్రక్రియ ఉంటేనే జీవితం గగడవదు. అయితే జమిలి ఎన్నికలతో వచ్చే నష్టం లేదు. తరచూ ఎన్నికల వల్ల దేశ ఖజానాకు బొక్క పడుతోంది. అలాగే రాజకీయ నాయకులు నిత్యం ఎన్నికలతో ఎంజాయ్ చేస్తున్నారు. దీంతో ప్రజా సమస్యలు ఎన్నికల గాలికి కొట్టుకు పోతున్నాయి. దేశాన్ని గాడిలో పెట్టాలంటే పలు కీలక నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. ఇవన్నీ మోడీ ప్రభుత్వం చేయగలుగుతుందా..అంతటి చిత్తశుద్ది ఉందా అన్నది చూడాలి. ప్రధానంగా జమిలికి ముందే దేశ జనాభా గణన జరగాలి. దీంతోపాటే ఉమ్మడి పౌరస్మృతి అమల్లోకి తీసుకుని రావాలి. ఎవరెన్ని రకాలుగా ఒత్తిళ్లు తెచ్చినా, రాజకీయ పోరాటం చేసినా..దేశానికంతటికీ ఒకేదేశం, ఒకే చట్టం అమల్లోకి రావాలి. అలాగే ప్రధానంగా పెరుగుతున్న జనాభాను కట్టడి చేయాలి. ఇందులో కులమతాలకు తావులేకుండా చేయాలి. ఇవి ప్రధాన సమస్యలుగా ఉన్నాయి. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల్లో నియోజకవర్గాల పునర్విభజన అంశంపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతున్నది. సాధారణంగా లోక్‌సభ, శాసనసభల నియోజక వర్గాల సంఖ్య జనాభా ప్రాతిపదికన నిర్ణయిస్తారు. దేశంలో భిన్నత్వాన్ని, ప్రజాస్వామిక స్ఫూర్తిని చాటేలా చట్టసభల్లో అన్ని వర్గాలకు ప్రాతినిధ్యం లభించేలా సీట్ల కేటాయింపు ఉంటుంది. దేశ, రాష్ట్ర జనాభాను పరిగణనలోకి తీసుకొని లోక్‌సభ సీట్లసంఖ్యను నిర్ణయిస్తారు. కొత్తగా లెక్కించే జనాభా ఆధారంగా శాసనసభ,లోక్‌సభ సీట్లు పెరుగుతాయని రాజకీయవర్గాలు ఉత్కంఠగా ఎదురు చూస్తున్నాయి. సీట్లు పెరిగితే తమకు ప్రాతినిధ్యం పెరుగుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. అయితే రాజకీయ పదవులను తగ్గించే పని కూడా చేపడితే మంచిది. రాష్ట్రాల్లో గవర్నర్ వ్యవస్థతో పాటు శాసనమండలులు కేవలం రాజకీయ పునరావాస కేంద్రాలుగా ఉన్నాయి. వీటిని శాశ్వతంగా ఎత్తేస్తే మంచిది. కేంద్ర ప్రభుత్వం జనాభా లెక్కలకు మాత్రమే పరిమితం కాకుండా లోక్‌సభ, శాసనసభల సీట్ల సంఖ్యను కూడా పెంచాలని రాజకీయ పార్టీలు కోరుకుంటున్నాయి. ఎందుకంటే ఎన్ని సీట్లు పెంచితే అన్ని విధాలుగా లబ్ది పొందేది కేవలం రాకజీయ పార్టీలు మాత్రమే. దేశంలో లోక్‌సభ సీట్లను పెంచితే మాత్రం దేశ రాజకీయ ముఖచిత్రమే మారిపోతుంది. అందుకే దేశ ప్రజల దృష్టి 2025లో జరగనున్న జనాభా లెక్కలపై పడింది. ఇకపోతే చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పిస్తూ చట్టాన్ని ఆమోదించారు. దీనికి జనాభగణను లింక్ చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు విషయంలో జనగణన కీలకంగా ఉంది. 2023లో ఈ బిల్లు 106వ రాజ్యాంగ సవరణ ద్వారా చట్టంగా మారింది. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వం జనగణన పూర్తయిన వెంటనే దాన్ని అమల్లోకి తీసుకుని వస్తామని హామీ ఇచ్చింది. ఆ మేరకు చట్టంలో కూడా పొందుపరిచింది. అందుకే, ఇప్పుడు మహిళా రిజర్వేషన్ బిల్లు అమలులోకి రావాలంటే కచ్చితంగా జనగణన జరిగితీరాలి. అప్పుడే మహిళల దశాబ్దాల కల సాకారమవుతుంది. చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు దక్కుతాయి. మహిళా రిజర్వేషన్ల ద్వారా దేశంలోని విభిన్న ప్రాంతాలకు చెందిన మహిళలు చట్టసభల్లోకి ప్రవేశించేం దుకు ఉన్న ఆటంకాలు తొలగిపోతాయి.

# ఇప్పటి వరకు ఇంటర్వెల్ మాత్రమే

మొదటిపేజీ తరువాయి..

బీఆర్ఎస్ అధినేత అధికారం కోల్పోతే ప్రజల నుంచి దూరంగా ఉంటారా? మీరు లక్షల కోట్లు సంపాదించుకుని ఫాం హౌస్‌లు కట్టుకున్నారు. అధికారం వచ్చిన తరువాత కేసీఆర్ ఫ్యామిలీ లక్ష కోట్లు ఎలా సంపాదించారు, మీ ఆస్తులు పదేళ్లలో ఎలా పెరిగాయో ప్రజలకు చెప్పాలి. మీ సంపాదన టెక్నిక్ రాష్ట్ర ప్రజలకు చెప్పాలి. మీరు ప్రజల మధ్యకు రాలేకపోతే వెయ్యి మంది చొప్పున ఎర్రవెల్లి ఫాంహౌస్‌కు పంపిస్తాం. వారికి మీ సంపాదన టెక్నిక్ నేర్పించండి.

నుంచి చర్ల తండా వరకు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. వీటితో పాటు రూ.26 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ డివిజనల్ స్థాయి ఆఫీస్ కాంప్లెక్స్, రూ.45. 5 కోట్లతో ఘన్‌పూర్ లో 100 పడకల ఆస్పత్రి ఏర్పాటు, రూ.5.5 కోట్లతో ఘన్‌పూర్ లో డిగ్రీ కాలేజీ ఏర్పాటు వంటి పనుల్లో పాల్గొన్నారు. దేవాదుల ఎత్తిపోతల పథకం ఫేజ్-2లో భాగంగా రూ.148.76 కోట్లతో ఆర్ఎస్ ఘన్‌పూర్ ప్రధాన కాలువ సీసీ లైనింగ్ పనులు, రూ.25.6 కోట్ల వ్యయంతో స్టేషన్‌ఘన్‌పూర్ నియోకవర్గంలో 750 ఇందిరమ్మ

నాకు అండగా ఉంటూ నన్ను ఆశీర్వదిస్తున్న నియోజకవర్గ ప్రజలందరికీ పేరు పేరునా మనస్ఫూర్తిగా ధన్యవాదాలుతెలియజేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో వరంగల్ నగరాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం శివునిపల్లిలో అదివారం ఏర్పాటు చేసిన ప్రజాపాలన సభలో సీఎం రేవంత్ రెడ్డితో కలసి వరంగల్ పార్లమెంట్

తెలిపారు.
తెలంగాణ రాష్ట్రంలో విద్య, వైద్యం, వ్యవసాయం, మహిళలు, వృద్ధులకి ఇలా ప్రతి ఒక్కరికి అభ్యున్నతి కోసం సీఎం రేవంత్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలియజేశారు. గత పదేళ్లలో ఉద్యోగ అవకాశాలు లేకపోయినా కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది కాలంలోనే మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు 60 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ జారీ చేసి నియామక పత్రాలు అందజేశారు. పేద విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని 55 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్



కేసీఆర్ ప్రతినెలా 3.92 లక్షల జీతభత్యాలు తీసుకుంటున్నారు. తుఫానులో సర్వం కోల్పోయిన వారి కంటే కేసీఆర్ ఫ్యామిలీ ఎక్కువ బాధ పడుతోంది. ఈ సందర్భంగా రూ. 800 కోట్ల అభివృద్ధి పను లకు సీఎం శంకుస్థాపనలు చేశారు. రూ.102.1 కోట్లతో మహిళాశక్తి పథకం ద్వారా స్వయం సహాయక సంఘా లకు మంజూరు చేసిన ఏడు ఆర్టీసీ బస్సులను లబ్ధిదారులకు అందజేశారు. వేదిక వద్ద వివిధ మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళా శక్తి స్టాళ్లను సందర్శించారు. అనంతరం ప్రజాపాలన బహిరంగ సభలో పాల్గొన్నారు. అనంతరం స్టేషన్ ఘనపూర్ శివారు శివునిపల్లిలో ప్రజా పాలన సభకు సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు.శివునిపల్లి వద్ద ప్రజాపాలన బహిరంగ సభలో దాదాపు 50 వేల మంది హాజరయ్యారు.
స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరితో పాటు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు కూడా పాల్గొన్నారు. వేసవి ఎండల నేపథ్యంలో సభా ప్రాంగణంలో జర్మన్ టెక్నాలజీ టెంట్లను వేశారు.ఈ సందర్భంగా నియోజ కవర్గంలో రూ.200 కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ను ప్రారంభించారు. దీంతో పాటు.. రూ.12.9 కోట్లతో గోవర్ధనగిరి

ఇళ్లు మంజూరు చేశారు.కాగా ప్రజా పాలన ప్రగతి బాటలో భాగంగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలోని శివునిపల్లిలో నిర్వహించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి బహిరంగ సభకు అత్యధిక సంఖ్యలో తరలి వచ్చి సభను విజయవంతం చేసిన నియోజకవర్గ ప్రజలకు, మహిళలకు, యువకులకు, రైతులకు అన్ని వర్గాల ప్రజలకు ప్రతీ ఒక్కరికీ గారు పేరు పేరు ధన్యవాదాలు. సభ నిర్వహణలో భాగస్వాములైన జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్లు, ఆర్డీవోలు, ఇతర అధికార యంత్రాంగనికి, డీసీపీ, ఏసీపీలు పోలీస్ సిబ్బందికి, నియోజకవర్గ నాయకులకు, యువజన నాయకులకు, కార్యకర్తలకు, సభా ప్రాంగణంలో సేవలు అందించిన వాలింటర్లకు ప్రత్యేక అభినందనలు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో 800కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ వారి ప్రోత్సహం, సహకారం, ప్రేమానురాగాలతో మున్ముందు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి, మరిన్ని ఎక్కువ నిధులు మంజూరు చేసుకోవడానికి ఎల్లవేళలా ప్రయత్నిస్తాను. స్టేషన్ ఘనపూర్ ప్రజల ఆధారాభిమానాలు ఎప్పటికీ మరువలేను, ఎల్లప్పుడూ

సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు.
ఈ సందర్భంగా సభ వేదికపై ఎంపీ మాట్లాడుతూ వరంగల్ నగరాన్ని హైదరాబాద్ కంటే మెరుగ్గా తీర్చిదిద్దేందుకు సీఎం రేవంత్ రెడ్డి సర్కారు అనేక సంస్కరణలు చేపట్టిందని అన్నారు. గొప్ప చారిత్రక నేపథ్యం కలిగిన వరంగల్ కు రాష్ట్ర ప్రభుత్వం 6 వేల కోట్లు కేటాయించి వేగంగా అభివృద్ధి చేస్తుందన్నారు.
సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని అన్నారు. రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే రైతులకు ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ దేశానికైనా ,రాష్టానికైన శ్రీరామ రక్ష అని అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి బీసీ కుల గణన సర్వే చేపట్టి చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారని అన్నారు.ఎస్సీ వర్గీకరణతో మన సర్కార్ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. బూటకపు గుజరాత్ మోడల్ ను కాకుండా తెలంగాణ మోడల్ ను దేశవ్యాప్తంగా చేస్తున్న రేవంత్ రెడ్డి కి హృదయపూర్వక ధన్యవాదాలు

రెసిడెన్షియల్ స్కూల్స్ కు 1650 కోట్లు మంజూరు ఇవ్వడం జరిగిందన్నారు.మహిళల అభ్యున్నతే దేశ ప్రగతి అని గుర్తించిన సీఎం రేవంత్ రెడ్డి ప్రతి మహిళలను కోటీశ్వరులు చేయాలని ఉద్దేశంతో ఇందిరా మహిళా శక్తిని ప్రారంభించి అనేక పథకాలు అమలు చేస్తున్నారని వెల్లడించారు. వరంగల్ ప్రజల ఎన్నో ఏళ్ల కల మామునూరు ఎయిర్ పోర్ట్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాధించి చూపారని తెలిపారు. శంషాబాద్ విమానాశ్రయం నుంచి 150 కిలోమీటర్ల పరిధిలో మరో విమానాశ్రయం ఉండకూడదని గతంలో జీఎంఆర్ సంస్థతో ఒప్పందం ఉండడంతో జిఎంఆర్ సంస్థతో సీఎం చర్చలు జరిపి అంగీకరింప చేశారని వివరించారు. వరంగల్ నగర అభివృద్ధిలో భాగంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, టెక్స్టైల్ పార్క్ అభివృద్ధితోపాటు పారిశ్రామిక, పర్యాటక అభివృద్ధి తో పాటు ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు వెల్లడించారు.ఎమ్మెల్యే కడియం శ్రీహరినాయకత్వంలో స్టేషన్ ఘనపూర్ వేగంగా అభివృద్ధి చెందుతుందని ఎంపీ డా.కడియం కావ్య తెలిపారు. ఒక్క ఏడాది కాలంలోనే 800 కోట్ల అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదగా శంకుస్థాపనలు చేసుకున్నామని ఇది ఎంతో గొప్ప విషయం అని అన్నారు.

# కాంగ్రెస్ పార్టీ దళిత వ్యతిరేక పార్టీ

మొదటిపేజీ తరువాయి..

స్పందించారు. పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా కరీంనగర్లో ఆయన విగ్రహానికి ఆర్యవైశ్య సంఘం సభ్యులు పూల మాల వేసి నివాళు లర్పించారు. అనంతరం బండి సంజయ్ మాట్లాడుతూ..“పొట్టి శ్రీరాములు గొప్ప దేశభక్తుడు. దేశ స్వాతంత్ర్యం కోసం అనేకసార్లు జైలుకు పోయిన వ్యక్తి. హరిజనులను ఆలయాల్లోకి ప్రవేశం కల్పించాలని ఉద్యమించి శాసనం చేయించిన వాడు. పొట్టి శ్రీరాములు లాంటోళ్లు పది మంది ఉంటే ఎప్పుడో స్వాతంత్ర్యం తెచ్చేటోడినని అన్నారంటే ఆయన గొప్పతనం అర్థం చేసుకోవాలి. అట్లాంటి నేత పేరును తొలగించి అవమానిస్తారా?” అని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆంధ్రా మూలాలున్నాయని పొట్టి శ్రీరామలు పేరు తొలగించారు. మరి ఆ మూలాలు ఉన్నాయని ఎన్టీఆర్, కోట్ల విజయభాస్కర్ రెడ్డి, నీలం సంజీవరెడ్డి, కాసు బ్రహ్మానందరెడ్డి పేర్ల మీద అనేకం ఉన్నాయి. వారి పేర్లను కూడా తీసేస్తారా అని సీఎం రేవంత్ కు సవాల్ విసిరారు.బీజేపీ రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఆత్మీయ సమ్మేళం నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ ఆర్యవైశ్యుల వ్యతిరేక పార్టీ. దళిత వ్యతిరేక పార్టీ అన్నారు. పొట్టి శ్రీరాములు జయంతి ఈరోజు.మద్రాస్ రాష్ట్రం నుండి ఆంధ్రాను వేరు చేయాలని మాత్రమే కోరిన వ్యక్తి పొట్టి శ్రీరాములు. అంతే తప్ప తెలంగాణకు వ్యతిరేకం కాదే.. అలాంటి వ్యక్తిని అవమానించడం ఎంత వరకు కరెక్ట్ అన్నారు. ఆర్యవైశ్య సమాజమంతా ప్రస్తుతం ఆగ్రహంతో ఉంది. హిందూ సమాజమంతా మరోసారి ఆలోచించాలి. ఈ దేశం కోసం పోరాటాలు చేసిన వారి త్యాగాలను స్మరించుకోవడం వారి విగ్రహాలు పెట్టి గౌరవించుకోవడం మన సంస్కారమన్నారు. సిరిసిల్ల కార్యకర్తలు పోరాట యోధులు. బీఆర్ఎస్ పాలనలో యువరాజు సిరిసిల్లకు వస్తుంటే అడుగడుగునా అడ్డుకుని ప్రజా వ్యతిరేక పాలనపై పెద్ద ఎత్తున పోరాటాలు చేశారు. ఆ భయానికే యువరాజు తాను వచ్చే ముందు బీజేపీ కార్యకర్తలను ముందస్తు అరెస్ట్ లు చేసే వారన్నారు బండి సంజయ్. రానున్నవి కార్యకర్తల ఎన్నికలే. స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలను గెలిపించాల్సిన బాధ్యత మాదే అన్నారు. కాంగ్రెస్ తెలంగాణను శ్రీలంకలా మారుస్తోంది. రాష్ట్రంలో అరాచక, అవినీతి పాలన కొనసాగుతోంది. 15 నెలల్లోనే లక్షన్నర కోట్ల అప్పు చేసి ప్రజలపై భారం మోపింది. రాష్ట్రంపై రూ.10 లక్షల కోట్ల అప్పు భారం మోపబోతున్నారు. జీతాలివ్వడానికి, ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చేందుకు పైసల్లేవంటున్నారు. కానీ బ్రాండ్ ఇమేజ్ పెరుగుతుందని తబ్లిగీ జమాతే వంటి సమావేశాలు నిర్వహిస్తున్నారు. 6 గ్యారంటీలను నెరవేరిస్తే బ్రాండ్ ఇమేజ్ పెరుగుతుందన్నారు. రైతు భరోసా, రుణమాఫీ పైసలన్నీ ఇస్తేనే బ్రాండ్ ఇమేజ్ పెరుగుతుందని బండి సంజయ్ సూచించారు. మహిళలకు తులం బంగారం, స్కూటీ, నెలకు రూ.2500 ఇస్తేనే బ్రాండ్ ఇమేజ్ పెరుగుతుంది. అట్లాకాకుండా అవినీతి, అరాచక పాలన చేస్తూ... ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి బ్రాండ్ ఇమేజ్ పేరుతో లేనిపోని కార్యక్రమాలు నిర్వహిస్తే ఏ విధంగా ఇమేజ్ పెరుగుతుందని బండి సంజయ్ ప్రశ్నించారు.

# నేటి నుంచే రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల స్వీకరణ


మొదటిపేజీ తరువాయి..

కార్పొరేషన్లు నోటిఫికేషన్లు జారీ చేశాయి. యువత ఈ నెల 17 నుంచి ఏప్రిల్ 5 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని సంక్షేమశాఖలు సూచించాయి. స్వయం ఉపాధి పథకాలు అమలు చేసేందుకు ఇప్పటికే సంక్షేమశాఖలు రూపొందించినటువంటి కార్యాచరణ ప్రణాళికలకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. దాదాపు 5 లక్షల మంది యువతకు రూ.6 వేల కోట్ల ఖర్చుతో సర్కారు రాయితీ రుణాలను మంజూరు చేయనుంది. ఈ పథకం అర్హతలు, ఎంపిక విధానం వివరాలన్నీ పోర్టల్‌లో పొందుపరిచినట్లుగా బీసీ కార్పొరేషన్ ఎండీ మల్లయ్యబట్టు వెల్లడించారు. మరిన్ని వివరాలకు సంక్షేమశాఖల జిల్లా అధికారులు, కార్పొరేషన్ల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లను సంప్రదించాలని ఆయన సూచించారు. ఏజెన్సీ ప్రాంతాల్లోని గిరిజనులు ఐటీడీఏ(గిరిజన సమీకృత అభివృద్ధి ఏజెన్సీ) అధికారుల్ని సంప్రదించాలని గిరిజన సహకార ఆర్థిక సంస్థ జీఎం శంకర్‌రావు వివరించారు. రాజీవ్ యువ వికాసం స్కీమ్ కింద లబ్ధిదారులకు రూ.3 లక్షల విలువైన యూనిట్లు మంజూరు చేయాలని ప్రతిపాదించింది. కేటగిరీ-1, 2, 3వారీగా రుణాలను ఖరారు చేయనుంది. కేటగిరీ-1 కింద రూ.లక్ష వరకు లోన్‌లను అందించనుంది. ఇందులో 80 శాతం రాయితీ ఉంటే, మిగతా 20 శాతం లబ్ధిదారుడు భరించడమో లేదా బ్యాంకు అనుసంధానం యూనిట్లు ఇవ్వనున్నాయి. కేటగిరీ-2 కింద రూ.లక్ష నుంచి రూ.2 లక్షల వరకు రుణాలను మంజూరు చేయనుంది. ఇందులో రాయితీ 70శాతం లభిస్తుంది. కేటగిరీ-3 కింద రూ.3 లక్షలలోపు రుణాలు ఇచ్చి అరవై శాతం రాయితీ ఇవ్వనుంది. ఏప్రిల్ 6 నుంచి మే 31 వరకు దరఖాస్తుల పరిశీలన కొనసాగుతుంది. లబ్ధిదారుల్లో అర్హులను ఎంపికచేసి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజున రాయితీ రుణాలకు సంబంధించిన మంజూరు పత్రాలు ఇవ్వనుంది.

# శాంతి వైపే భారత్ అడుగులు

మొదటిపేజీ తరువాయి..

చర్చలకు రావాలని ఆయన సూచించారు. ఉక్రెయిన్ శాంతి కోసం అది మిత్రదేశాలతో ఎన్ని చర్చలు నిర్వహించినా ప్రయోజనం ఉండదు. శాంతి కావాలంటే ఉక్రెయిన్ రష్యా దేశాలు ఒకే టేబుల్ వద్ద కూర్చొని చర్చించాలని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. 2002లో గుజరాత్‌లో జరిగిన అల్లర్లపై మాట్లాడుతూ.. గోద్రా హింస ఊహించని విషాదం అని, కొందర్ని సజీవ దహనం చేశారని ప్రధాని అన్నారు. ఇవి ఇప్పటివరకు జరిగిన అతిపెద్ద అల్లర్లు అనే అభిప్రాయం తప్పుడు సమాచారం అని అన్నారు. 2002 కి ముందు గుజరాత్‌లో 250 కి పైగా ముఖ్యమైన అల్లర్లు జరిగాయని ఆయన అన్నారు. “ఫిబ్రవరి 24, 2002న, నేను మొదటిసారిగా రాష్ట్ర ప్రతినిధి అయ్యాను. ఎన్నికల్లో తొలిసారి విజయం సాధించిన నేను ఫిబ్రవరి 24 నుంచి 26 తేదీల్లో మొదటిసారి గుజరాత్ అసెంబ్లీలోకి అడుగుపెట్టాను. ఫిబ్రవరి 27, 2002న బడ్జెట్ సమావేశాల కోసం మేము అసెంబ్లీలో కూర్చున్నప్పుడు... అకస్మాత్తుగా, భయంకరమైన గోద్రా సంఘటన జరిగింది. ఇది ఊహించలేని స్థాయిలో విషాదం, ప్రజలను సజీవ దహనం చేశారు” అని ప్రధాని మోదీ పాడ్‌కాస్ట్‌లో అన్నారు.భారతదేశం బుద్ధుడు, మహాత్మాగాంధీ పుట్టిన నేల అని, ఆ కారణంగానే భారతదేశ శాంతి సందేశం ప్రపంచదేశాల్లో ప్రతిధ్వనిస్తోందని ప్రధాని



మోదీ అన్నారు.భారతదేశ సాంస్కృతిక, ఆధ్యాత్మిక వారసత్వం ప్రపంచానికి మార్గదర్శిగా నిలుస్తుందని ఆయన చెప్పారు. ఫ్రిడ్‌మాన్ పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో ప్రధాని..ప్రజాజీవితంలో తన ప్రయాణం, చిన్ననాటి విషయాలు, ఆర్ఎస్ఎస్‌తో ఉన్న తన అనుబంధం, పాక్ ప్రేరేపిత ఉగ్రవాదం, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తో మిత్రత్వం సహా పలు విషయాలకు సమాధానం ఇచ్చారు. “ నా బలం నా పేరులో లేదు. 140 కోట్ల మంది ప్రజలు, దేశ సంస్కృతి, వారసత్వం నా వెనుక ఉండడమే నా బలం” అని మోదీ అన్నారు. ఆర్ఎస్ఎస్ తో అనుబంధం, అక్కడ నేర్చుకున్న విలువలే తన సైద్ధాంతిక పునాదులని ప్రధాని స్పష్టం చేశారు. దేశం కన్నా మిన్న ఏదీ లేదన్నారు. సమాజ సేవే దైవ సేవ అని ఆర్ఎస్ఎస్ నుంచి తాను నేర్చుకున్నట్లు తెలిపారు. దేశ సేవలో ఆర్ఎస్ఎస్ కంట్రిబ్యూషన్ ఎంతో ఉందన్నారు. విద్యాభారతి పేరుతో దేశవ్యాప్తంగా 70వేల పాఠశాలలు నడుపుతోందన్నారు. 30 లక్షల మందికి పైగా విద్యార్థులకు విద్యాబోధన చేస్తోందని తెలిపారు. అలాగే ఉగ్రవాదం అనేది ఇండియా సమస్య మాత్రమే కాదన్నారు. యావత్ ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న సమస్య అని మోదీ అన్నారు. భారత్‌తో పాక్ ప్రచ్ఛన్న యుద్ధం చేస్తోందన్నారు. అదే సమయంలో టెర్రరిజాన్ని ఇండియాకు ఎగుమతి చేస్తోందని మోదీ తప్పుపట్టారు.

# దేశంలో తొలి కవచ్ ఎక్సలెన్స్ సెంటర్

మొదటిపేజీ తరువాయి..

మక్కువ ఉంటుంది. తమిళ ప్రభుత్వం డీఎంకే పార్టీ ఎమ్మెల్యే కుమారుడు ఉదయ్ కుమార్ రూపొందించిన రూపాయి గుర్తును తొలగించడం సబబు కాదు.
సికింద్రాబాద్‌లో కవచ్ సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ సెంటర్ ఏర్పాటు కానుంది. దేశంలో తొలి కవచ్ ఎక్సలెన్స్ సెంటర్‌ను దక్షిణ మధ్య రైల్వే విభాగంలో ఏర్పాటు చేయాలని నరేంద్ర మోదీ నిర్ణయించారు. ఈ సెంటర్ తెలంగాణకు తలమానికంగా నిలవబోతుంది. మోదీ నాయకత్వంలోనే ఎన్డీఏ ప్రభుత్వం అన్ని రాష్ట్రాల అభివృద్ధికి కట్టుబడి ఉంది. ఉత్తరాది సినిమాలను దక్షిణ దిన ఆదరిస్తున్నారు. తెలుగు తమిళం కన్నడ మలయాళం సినిమాలను ఉత్తర భారత దేశంలో ప్రజాదరణ పొందుతున్నాయి. స్టాలిన్ అన్ని విషయాలు తెలుసుకుని మాట్లాడాలి. అంతేగాని ప్రజల్ని రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తే వాళ్లు మరింత చైతన్యవంతమై ఎదురు తిరుగుతారు' అన్నారు.
స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానం కవచ్ కు సంబంధించిన పరిశోధన కేంద్రాన్ని కేంద్రపాలిలో నెలకొల్పుదామని కిషన్ రెడ్డి అన్నారు. రైలు ప్రమాదాలను అడ్డుకునేందుకు కవచ టెక్నాలజీని కేంద్ర ప్రభుత్వం వినియోగిస్తుంది.
వచ్చే ఏడాది సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ శంషాబాద్ ఎయిర్పోర్ట్ తరహాలో అందుబాటులోకి వస్తుంద న్నారు. ఏ అభివృద్ధి పనులకు మొదటి విడతలో 717 కోట్లు కేటాయింపులు జరిగాయి. 26 కోట్లతో బేగంపేట స్టేషన్ తొలి విడత పనులు పూర్తికాగా మరో 12 కోట్ల వ్యయంతో పనులు జరుగుతున్నాయని తెలిపారు. తెలంగాణలో కొత్త రైల్వే లైనులకు సంబంధించి 22 ప్రాజెక్టులు, 39,300 కోట్ల ఖర్చుతో మనం జరుగుతుందన్నారు. కేంద్ర బడ్జెట్లో ఈ ఏడాది రాష్ట్రానికి 5,337 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. ఎన్డీఏ హయాంలో 453 ఫ్లై ఓవర్లు, అండర్ బ్రిడ్జిలను రైల్వే లైనులకు అనుసంధానంగా నిర్మించినట్లు తెలిపారు.
సికింద్రాబాద్ తో పాటు తెలంగాణలో వివిధ రైల్వే స్టేషన్ల అభివృద్ధికి కేంద్రం సంపూర్ణంగా సహకరిస్తోంది. ఇటీవల ప్రారంభించిన చర్లపల్లి రైల్వే స్టేషన్ కు అప్రోచ్ రోడ్ల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం భూ సేకరణ పూర్తి చేసి ఇవ్వాలని కోరారు.

## నేటి నుంచే 'రైసినా డైలాగ్'

మొదటిపేజీ తరువాయి..

మూడు రోజుల పాటు జరగనున్న ఈ సదస్సును భారత విదేశాంగ శాఖ సంయుక్త భాగస్వామ్యంతో అబ్జర్వర్ రీసెర్చ్ ఫౌండేషన్ (ఓఆర్ఎఫ్) నిర్వహిస్తోంది. ప్రపంచ రాజకీయ, ఆర్థిక అంశాలపై చర్చకు వేదికగా రైసినా డైలాగ్ సదస్సు నిలువనుంది. 'కాల చక్ర - ప్రజలు, శాంతి, భూగ్రహం' అనే థీమ్‌తో ఈసారి సదస్సును నిర్వహిస్తున్నారు. పదోసారి జరగబోతున్న ఈ సదస్సులో పాల్గొనే ప్రముఖుల జాబితాలో న్యూజిలాండ్ ప్రధానమంత్రి క్రిస్టోఫర్ లక్సాన్, అమెరికా జాతీయ నిఘా విభాగం డైరెక్టర్ తులసీ గబార్డ్, ఉక్రెయిన్ విదేశాంగ మంత్రి ఆండ్రీ సైబిహా తదితరులు ఉన్నారు. ఈ సదస్సులో న్యూజిలాండ్ ప్రధాని కీలకోపన్యాసం చేయనున్నారు. రష్యా - ఉక్రెయిన్ మధ్య తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందాన్ని కుదిర్చేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సిద్ధమయ్యారు. ఈ తరుణంలో భారత్‌కు ఉక్రెయిన్ విదేశాంగ మంత్రి వస్తుండటం ప్రాధాన్యాన్ని సంతరించుకుంది.మునుపెన్నడూ లేని రీతిలో భారత్-తైవాన్ సంబంధాలు బలోపేతం అవుతున్నాయి. ఈక్రమంలో తైవాన్‌కు చెందిన ఓ సీనియర్ భద్రతా అధికారి సారథ్యంలోని టీమ్ కూడా 'రైసినా డైలాగ్' సదస్సుకు విచ్చేయనుంది.

# సాక్ష్యం

రాష్ట్రీయం STATE

హైదరాబాద్
సోమవారం, 17 మార్చి 2025




## మృతుల కుటుంబాలను పరామర్శించిన లక్ష్మణ్ బాబు

ములుగు ప్రతినిధి మార్చి 16సాక్ష్యం న్యూస్

ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలంలోనీ రొయ్యూరు .శంకరాజ పెల్లి గ్రామాల కి చెందిన కుర్మా శ్రీను గ్రామ కమిటీ అధ్యక్షులు వారి తండ్రిగారైన కుర్మా సమ్మయ్య గౌడ్ అనారోగ్యంతో చనిపోవడం జరిగింది వారి పెద్దకర్మకుహాజరైన ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు హాజరై వారి కుటుంబ సభ్యులను కుర్మా శ్రీను కుర్మా వెంకటేశ్వర్లు కుర్మా



రమేష్ పరామర్శించడం జరిగింది అనంతరం శంకరాజ పెల్లి గ్రామానికి చెందిన ఆత్కూరు ఎల్లమ్మ చనిపోవడం జరిగింది వారి కుటుంబ సభ్యులను ఆత్కూరి ఎల్లయ్య ఆత్కూరి సారయ్య ఆత్కూరి సమ్మయ్య పరామర్శించడం జరిగింది

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి,ఏటూరు నాగారం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్ ,కాకులమర్రి ప్రదీప్ రావు తాడూరి రఘు,జిట్ట ఈశ్వర్.,దేవులపల్లి సమ్మయ్య, కూనూరు చిరంజీవి, మెరుగు వెంకటేశ్వర్లు,కొండగుర్ల తిరుపతి,తదితరులు పాల్గొనడం జరిగింది

## మంత్రి సీతక్క తనయుడు సూర్య నూతన గృహప్రవేశం

### బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న

ములుగు ప్రతినిధి మార్చి 16సాక్ష్యం న్యూస్

ములుగు నియోజకవర్గం లోని కొత్తగూడ మండలం, మొకల్లపల్లి గ్రామం లో



రాష్ట్ర మంత్రివర్యులు ధనసరి సీతక్క తనయుడు యువజన కాంగ్రెస్ రాష్ట్ర సెక్రటరీ సూర్య %ఉ% కూసుమంజలి నూతన గృహప్రవేశానికి హాజరైన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ ఉపాధ్యక్షుడు సర్వ అక్షిత్, మండల సహాయ కార్యదర్శి ముమ్మానేని రమేష్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గద్దల నవీన్, టౌన్ యూత్ అధ్యక్షులు బండారి లక్కీ, సర్వ సాయి, టౌన్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ కర్ల తరుణ్, పొలాబోయిన గోపాల్,యూత్ నాయకులు పెద్ది రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

## కొండాయి ప్రజల ప్రాణాలు వరదల్లో పోయినప్పుడు యాడ పోయినవ్ దొర

### యూత్ జిల్లా ఉపాధ్యక్షులు సర్వ అక్షిత్

ములుగు ప్రతినిధి మార్చి 16సాక్ష్యం న్యూస్

కొండాయి గ్రామ ప్రజలు వరదలు వచ్చినప్పుడు వరదల్లో కొట్టుకుపోయి ప్రాణాలు పోయినప్పుడు ప్రజల ఆర్తనాదాలు కన్నీటి రోదనలు మిన్నంటాయి . గప్పుడు ప్రజల కష్టాలు బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మీకు కనిపించలేదా దొర. అప్పుడు మీరు మీ మంత్రులు యాడ పోయారు దొర అంటూ యూత్ ములుగు జిల్లా ఉపాధ్యక్షుడు సర్వ అక్షిత్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ.కరోనా కష్ట కాలంలో కానరాని లక్ష్మణ్ బాబు దొర.గత పదేండ్ల ఇసుక దందా,దోపిడీ చేపట్టిన మీరు మంత్రి సీతక్క గురించి మాట్లాడుతున్నారా.ములుగు నియోజకవర్గంలో జరిగే అభివృద్ధి కనిపించడం లేదా.ములుగు లోనే ఉంటున్నారా.?ములుగు నియోజకవర్గంలో దళిత కాలనీ లో రోడ్ లు మంజూరై అభివృద్ధి పనులు జరిగితే జిర్ణించుకోలేకపోతేన్నావా దొర.గత బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఏటూరునాగారం వరద లు వచ్చి మునిగితే స్వంత ఊరికి మీరు ఎం చేశారో ములుగు నియోజకవర్గ ప్రజలకు చెప్పాలే. అని ప్రశ్నించారు.అధికారంలో ఉండి ఏటూరునాగారం కు బస్సు డిపో ఎందుకు తెప్పించిలేదు.మంత్రి సీతక్క పై



తప్పుడు ఆరోపణలు చేస్తే కేసులు నమోదు చేస్తాం నోరు అదుపులో పెట్టుకో.ఏటూరునాగారం మండల కేంద్రానికి మీరు వచ్చినప్పుడు సెంట్రల్ లైటింగ్ ను చూస్తున్నారా.కొండాయి బ్రిడ్జి కి 16 కోట్లు నిధులు పెంచి టెండర్ ప్రక్రియ జరుగుతుంది మీకు తెలియదు నియోజకవర్గంలో ఉంటే కదా.కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది కాలంలో కోట్ల నిధులతో గ్రామాల్లో అభివృద్ధి జరుగుతుంటే సహించలేకపోతున్నారా దొర.ఏటూరునాగారం మండల ప్రజలకు మీరు ఏమి చేశారో చెప్పాలి.గ్రామ సభలు నిర్వహించడానికి, గ్రామాల్లో సర్పంచ్ లేరు అనేది తెలియదనుకుంటా.పదేండ్లలో కొండాయి బ్రిడ్జి ఎందుకు కట్టలేదు మీ ప్రభుత్వం.?కొండాయి ప్రజల ప్రాణాల్లో వరదలో కలిసి పోతే మీరు ఎక్కడ అప్పుడు...?ఏటూరునాగారం నుండి రామన్నగూడెం వరకు మీరు ఎందుకు తెప్పించలేదు... ఒకసారి ఎంత అభివృద్ధి జరుతుందో వెళ్లి చూడగలరుదళిత, బహుజన వర్గాలకు అభివృద్ధి జరుగుతుంటే దొర బుద్ధి పోల్చుకున్నారుఏటూరునాగారం బస్సు డిపో, సెంట్రల్ లైటింగ్, మంగపేట బస్టాండ్, ములుగు బస్టాండ్, మల్లంపల్లి మండలం మంత్రి సీతక్క తో కృషి వల్ల ములుగు నియోజకవర్గం అభివృద్ధి చెందుతుంది మీకు తెలియడం లేదాదొర కుటుంబంలో మీరు పుట్టిన అట్టాడుగు వర్గాల ఆశజ్యోతి మంత్రి సీతక్క ని అనే అర్హత మీకు లేదు



## సీఎం రేవంత్ రెడ్డి చొరవతో వరంగల్ నగరం మరింత అభివృద్ధి

### వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో మల్లేష్ (సాక్ష్యం న్యూస్ ) : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో వరంగల్ నగరాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు.

జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం శివునిపల్లిలో అదివారం ఏర్పాటు చేసిన ప్రజాపాలన సభలో సీఎం రేవంత్ రెడ్డితో కలసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభ వేదికపై ఎంపీ మాట్లాడుతూ వరంగల్ నగరాన్ని హైదరాబాద్ కంటే మెరుగ్గా తీర్చిదిద్దేందుకు సీఎం రేవంత్ రెడ్డి సర్కారు అనేక సంస్కరణలు చేపట్టిందని అన్నారు. గొప్ప చారిత్రక నేపథ్యం కలిగిన వరంగల్ కు రాష్ట్ర ప్రభుత్వం 6 వేల కోట్లు కేటాయించి వేగంగా అభివృద్ధి చేస్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని అన్నారు. రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే రైతులకు ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ దేశానికైనా ,రాష్టానికైన శ్రీరామ రక్ష అని అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి బీసీ కుల గణన సర్వే చేపట్టి చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారని అన్నారు.ఎస్సీ వర్గీకరణతో మన సర్కార్ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. బూటకపు గుజరాత్ మోడల్ ను కాకుండా తెలంగాణ మోడల్ ను దేశవ్యాప్తంగా చేస్తున్న రేవంత్ రెడ్డి కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో విద్య, వైద్యం, వ్యవసాయం, మహిళలు, వృద్ధులకి ఇలా ప్రతి ఒక్కరికి అభ్యున్నతి కోసం సీఎం రేవంత్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలియజేశారు. గత పదేళ్లలో ఉద్యోగ అవకాశాలు లేకపోయినా కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది కాలంలోనే మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు 60 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ జారీ చేసి నియామక పత్రాలు అందజేశారు. పేద విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని 55 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ కు 1650 కోట్లు మంజూరు ఇవ్వడం జరిగిందన్నారు.మహిళల అభ్యున్నతే దేశ ప్రగతి అని గుర్తించిన సీఎం రేవంత్ రెడ్డి ప్రతి మహిళలను కోటీశ్వరులు చేయాలని ఉద్దేశంతో ఇందిరా మహిళా శక్తిని ప్రారంభించి అనేక పథకాలు అమలు చేస్తున్నారని వెల్లడించారు. వరంగల్ ప్రజల ఎన్నో ఏళ్ల కల మామునూరు ఎయిర్ పోర్ట్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాధించి చూపారని తెలిపారు. శంషాబాద్ విమానాశ్రయం నుంచి 150 కిలోమీటర్ల పరిధిలో మరో విమానాశ్రయం ఉండకూడదని గతంలో జీఎంఆర్ సంస్థతో ఒప్పందం ఉండడంతో జిఎంఆర్ సంస్థతో సీఎం చర్చలు జరిపి అంగీకరింప చేశారని వివరించారు. వరంగల్ నగర అభివృద్ధిలో భాగంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, టెక్స్టైల్ పార్క్ అభివృద్ధితోపాటు పారిశ్రామిక, పర్యాటక అభివృద్ధి తో పాటు ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు వెల్లడించారు.ఎమ్మెల్యే కడియం శ్రీహరినాయకత్వంలో స్టేషన్ ఘనపూర్ వేగంగా అభివృద్ధి చెందుతుందని ఎంపీ డా.కడియం కావ్య తెలిపారు. ఒక్క ఏడాది కాలంలోనే 800 కోట్ల అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదగా శంకుస్థాపనలు చేసుకున్నామని ఇది ఎంతో గొప్ప విషయం అని అన్నారు.

## సీతక్కపై తప్పుడు ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదు

### నోరు అదుపులో పెట్టుకో లక్ష్మణ్ దొర

ములుగు ప్రతినిధి మార్చి 16సాక్ష్యం న్యూస్

సీతక్క పై తప్పుడు ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదునీ నోరు అదుపులో పెట్టుకో లక్ష్మణ్ దొర అంటూ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పై ఆగ్రహం వ్యక్తం చేశారు.

ములుగు జిల్లా ఏటూరు నాగారం మండల కేంద్రంలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూకరోనా కష్ట కాలంలో కానరాని లక్ష్మణ్ బాబు దొర.గత పదేండ్ల ఇసుక దందా,దోపిడీ చేపట్టిన మీరు మంత్రి సీతక్క గురించి మాట్లాడుతున్నారా.ములుగు నియోజకవర్గంలో జరిగే అభివృద్ధి కనిపించడం లేదా.ములుగు లోనే ఉంటున్నారా?ములుగు నియోజకవర్గంలో దళిత కాలనీ లో రోడ్ లు మంజూరై అభివృద్ధి పనులు జరిగితే జిర్ణించుకోలేకపోతేన్నావా దొర.గత బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఏటూరునాగారం వరద లు వచ్చి మునిగితే స్వంత ఊరికి మీరు ఎం చేశారో ములుగు నియోజకవర్గ ప్రజలకు చెప్పాలే.అధికారంలో ఉండి ఏటూరునాగారం కు బస్సు డిపో ఎందుకు తెప్పించిలేదు.

మంత్రి సీతక్క పై తప్పుడు ఆరోపణలు చేస్తే కేసులు నమోదు చేస్తాం నోరు అదుపులో పెట్టుకో.ఏటూరునాగారం మండల కేంద్రానికి మీరు వచ్చినప్పుడు సెంట్రల్ లైటింగ్ ను చూస్తున్నారా. కొండాయి బ్రిడ్జి కి 16 కోట్లు నిధులు పెంచి టెండర్ ప్రక్రియ జరుగుతుంది మీకు తెలియదు నియోజకవర్గంలో ఉంటే కదా.కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది కాలంలో కోట్ల నిధులతో గ్రామాల్లో అభివృద్ధి జరుగుతుంటే సహించలేకపోతున్నారా దొర.ఏటూరునాగారం మండల ప్రజలకు మీరు ఏమి చేశారో చెప్పాలి.గ్రామ సభలు నిర్వహించడానికి, గ్రామాల్లో సర్పంచ్ లేరు అనేది తెలియదనుకుంటా.పదేండ్లలో కొండాయి బ్రిడ్జి ఎందుకు



కట్టలేదు మీ ప్రభుత్వం.?కొండాయి ప్రజల ప్రాణాల్లో వరదలో కలిసి పోతే మీరు ఎక్కడ పుడు.ఏటూరునాగారం నుండి రామన్నగూడెం వరకు మీరు ఎందుకు తెప్పించలేదు ఒకసారి ఎంత అభివృద్ధి జరుతుందో వెళ్లి చూడగలరు. దళిత, బహుజన వర్గాలకు అభివృద్ధి జరుగుతుంటే దొర బుద్ధి పోల్చుకున్నారు.ఏటూరునాగారం బస్సు డిపో, సెంట్రల్ లైటింగ్, మంగపేట బస్టాండ్, ములుగు బస్టాండ్, మల్లంపల్లి మండలం మంత్రి సీతక్కతో కృషి వల్ల ములుగు నియోజకవర్గం అభివృద్ధి చెందుతుంది మీకు తెలియడం లేదా. దొర కుటుంబంలో మీరు పుట్టిన అట్టాడుగు వర్గాల ఆశజ్యోతి మంత్రి సీతక్క ని అనే అర్హత మీకు లేదు

## రుణమాఫీపై గోబెల్స్ ప్రచారం

మొదటిపేజీ తరువాయి..

మొదటిపేజీ తరువాయి..

గోబెల్స్ ప్రచారం చేస్తోందని హరీశ్ రావు ఆరోపించారు. సంపూర్ణ రుణమాఫీ జరిగిందని నిరూపిస్తే తాను ముక్కు నేలకు రాస్తానని సవాల్ విసిరారు. రాష్ట్ర భవిష్యత్తు పట్ల కేసీఆర్ కు, బీఆర్ఎస్ పార్టీకి బాధ్యత ఉందని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని జీఎస్డీపీలో నంబర్ వన్ గా, తలసరి ఆదాయంలో అగ్రస్థానంలో నిలిపామని గుర్తు చేశారు. విద్యుత్ వినియోగంలో, వరి ధాన్యం ఉత్పత్తిలోనూ రాష్ట్రాన్ని మొదటి స్థానంలో నిలిపామని చెప్పారు. ప్రతి ఇంటికి తాగునీరు అందించి దేశానికే ఆదర్శంగా నిలిచామన్నారు. మిషన్ కాకతీయ ద్వారా చెరువులను బాగు చేసి దేశానికి ఆదర్శంగా నిలిచామన్నారు. రైతు బంధు పథకాన్ని ఐక్యరాజ్యసమితి సైతం ప్రశంసించిందని గుర్తు చేశారు.రాష్ట్రం పట్ల ప్రస్తుత సర్కారుకు బాధ్యత లేని కారణంగానే ప్రాజెక్టులు అగ్గిపెట్టెల్లా కూలిపోతున్నాయని, పంటలు ఎండిపోతున్నాయని హరీశ్ రావు దుయ్యబట్టారు. రేవంత్ నిర్లక్ష్యం వల్ల రైతులు, చేనేత కార్మికులు, ఆటో కార్మికులు పిట్టల్లా రాలిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిపక్ష పదవి కోసం కేటీఆర్ తో తాను పోటీ పడలేదని, తామిద్దరం ఉద్యమకారులమని, కేసీఆర్ ఆదేశాల మేరకు మంత్రి పదవికి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశామని హరీశ్ రావు స్పష్టం చేశారు. కేసీఆర్ ఆదేశాలను తు.చ తప్పకుండా పాటించే క్రమశిక్షణ కలిగిన కార్యకర్తలమని అన్నారు. రాష్ట్రానికి పట్టిన శని లాంటి రేవంత్ రెడ్డి పీడను వదిలించడానికి తాము పోటీ పడతామని హరీశ్ రావు తేల్చి చెప్పారు. రాష్ట్ర ప్రజలకు న్యాయం చేయడం కోసం, మేలు చేయడం కోసం, ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేసే వరకు ఆయన వెంటపడతామని అన్నారు. ముక్కు పిండి మరీ మహాలక్ష్మి కింద రూ.2500 ఇప్పించడం కోసం, రైతు రుణమాఫీ పూర్తయ్యే వరకు, రైతులకు రూ.15 వేల రైతు బంధు డబ్బులు పడే వరకు రేవంత్ రెడ్డిని వెంబడిస్తామని హరీశ్ రావు స్పష్టం చేశారు.రేవంత్ రెడ్డి కాంగ్రెస్ లో చేరి ఒక్కొక్కరినీ తొక్కుకుంటూ, సీనియర్లపై సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెట్టి, రూ.50 కోట్లకు పీసీసీ పదవి కొనుక్కున్నారని కొందరు చెప్పారని హరీశ్ రావు ఆరోపించారు.

## 9 నెలల తర్వాత సునీతా విలియమ్స్ ముఖంలో ఆనందం

మొదటిపేజీ తరువాయి..


వ్యోమనౌకలో సాంకేతిక లోపం తలెత్తడంతో అక్కడే చిక్కుకుపోయారు. ఇన్నాళ్లకు, వారి నిరీక్షణ ఫలించి డ్రాగన్ వ్యోమనౌక ఐఎస్ఎస్ ను చేరుకుంది. ఆ వ్యోమనౌక ద్వారా ఐఎస్ఎస్ కు చేరుకున్న క్రూ-10 వ్యోమగాములను చూశాక సునీతా విలియమ్స్ ఆనందం వర్ణనాతీతం. ఆమె ముఖం నవ్వులతో వెలిగిపోయింది. సునీతా వారిని ఆప్యాయంగా హత్తుకుని ఐఎస్ఎస్ కు స్వాగతం పలికారు. కెమెరాతో ఫొటోలు తీసుకుంటూ, డ్యాన్స్ చేస్తూ ఉత్సాహంగా కనిపించారు. దీనికి సంబంధించిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. రిటైర్డ్ నాసా వ్యోమగామి క్యాడీ కోల్‌మన్ తెలిపిన వివరాల ప్రకారం, వ్యోమగాములకు ప్రత్యేకంగా ఓవర్‌టైమ్ జీతం ఉండదు. వారు ప్రభుత్వ ఉద్యోగులు కాబట్టి, అంతరిక్షంలోని వారి సమయాన్ని భూమిపై సాధారణ పని దినంగానే పరిగణిస్తారు. ఐఎస్ఎస్ లో వారి ఆహారం, ఇతర ఖర్చులను నాసా భరిస్తుంది. వారికి సాధారణ జీతం యథావిధిగా అందుతుంది. అదనంగా రోజుకు 4 డాలర్లు (సుమారు రూ.347) చొప్పున వ్యక్తిగత ఖర్చుల కోసం చెల్లిస్తారు. కోల్‌మన్ 2010-11లో 159 రోజుల మిషన్‌లో భాగంగా అదనంగా 636 డాలర్లు (రూ.55,000) అందుకున్నారు. అదేవిధంగా సునీతా విలియమ్స్, విల్మోర్ 287 రోజులు గడిపినందుకు అదనంగా ఒక్కొక్కరికి 1,148 డాలర్లు (సుమారు రూ.లక్ష) అందుతుంది. వ్యోమగాములు ఐఎస్ఎస్ లో పని చేస్తూనే ఉన్నారని, వారిని సాంకేతికంగా చిక్కుకుపోయినట్లుగా చూడలేమని నాసా పేర్కొంది.సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ %+ూ%-15 పే గ్రేడ్‌లో ఉన్నారు. జనరల్ షెడ్యూల్ (%+ూ%) వ్యవస్థలో ఇది అత్యున్నత స్థాయి. ఈ స్థాయి ఉద్యోగుల వార్షిక మూల వేతనం 1,25,133 డాలర్ల నుంచి 1,62,672 డాలర్ల వరకు (సుమారు రూ.1.08 కోట్ల నుంచి రూ.1.41 కోట్ల వరకు) ఉంటుంది. తొమ్మిది నెలల పాటు ఐఎస్ఎస్ లో ఉన్నందుకు వీరికి 93,850 డాలర్ల నుంచి 1,22,004 డాలర్ల వరకు (సుమారు రూ.81 లక్షల నుంచి రూ.1.05 కోట్ల వరకు) జీతం అందుతుంది. వ్యక్తిగత ఖర్చుల నిమిత్తం ఇచ్చే 1,148 డాలర్లను కలుపుకుంటే వారి మొత్తం ఆదాయం 94,998 డాలర్ల నుంచి 1,23,152 డాలర్ల వరకు (సుమారు రూ.82 లక్షల నుంచి రూ.1.06 కోట్ల వరకు) ఉంటుంది.బోయింగ్ స్టార్‌లైనర్ టెస్ట్ ఫ్లైట్‌లో భాగంగా ఐఎస్ఎస్ కు వెళ్లిన సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ వ్యోమనౌకలో సాంకేతిక సమస్యలు తలెత్తడంతో తిరుగు ప్రయాణం ఆలస్యమైంది. నాసా ఇటీవల సహాయక మిషన్ కు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో వారి తిరుగు ప్రయాణానికి మార్గం సుగమం అయింది. తాజాగా స్పేస్‌ఎక్స్ ఫాల్కన్ 9 రాకెట్ డ్రాగన్ వ్యోమనౌకను మోసుకుంటూ ఫ్లోరిడాలోని కెన్నెడీ స్పేస్ సెంటర్ నుంచి శుక్రవారం సాయంత్రం 7:03 గంటలకు (భారత కాలమానం ప్రకారం శనివారం ఉదయం 4:33 గంటలకు) విజయవంతంగా నింగికి ఎగసింది. డ్రాగన్ ఉదయం 10 గంటల ప్రాంతంలో ఐఎస్ఎస్ కు చేరుకుంది. నాసా స్పేస్‌ఎక్స్ క్రూ-10 మిషన్ నలుగురు కొత్త సిబ్బందితో ఐఎస్ఎస్ కు చేరుకుంది. ఇందులో నాసా వ్యోమగాములు అన్నే మెక్ క్లైన్, నికోల్ అయర్స్, జపాన్ ఏరోస్పేస్ ఎక్స్‌ప్లోరేషన్ ఏజెన్సీ వ్యోమగామి టకుయా ఓనిషి, రష్యాకు చెందిన రాస్‌కాస్మోస్ వ్యోమగామి కిరిల్ పెస్కోవ్ ఉన్నారు.

## లొంగిపోయిన నిషేధిత మావోయిస్టు దళ సభ్యులు

ములుగు ప్రతినిధి మార్చి 16 సాక్ష్యం న్యూస్

నిషేధిత మావోయిస్టు పార్టీకి చెందిన ఇద్దరు దళ సభ్యులు ఆదివారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఐపీఎస్ ఎదుట లొంగిపోయారు. లొంగుబాటు వివరాలు వెల్లడించారు. వివరాలు ఇలా ఉన్నాయిప్రభుత్వం యొక్క సరెండర్-కమ్-రిహాబిలిటేషన్ పాలసీలో భాగంగా, ప్రభుత్వ నిషేధిత సి.పి.ఐ మావోయిస్ట్ పార్టీ యొక్క సిఎన్ఎం సభ్యుడు అయిన మడవి కొస తండ్రి దేవ, వయస్సు 20 సం,,లు, కులం: కోయ, గ్రామము పూజారి కాంకేర్ (గామం, ఉసూర్ పోలీస్ స్టేషన్ లిమిట్స్, ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం మిలీషియా సభ్యురాలైన మడకం అలియాస్ సోడి జోగి తండ్రి భీమ, వయస్సు 23 సం,,లు, కులం: కోయ, గ్రామం పూజారి కాంకేర్ (గామం, ఉసూర్ పోలీస్ స్టేషన్ లిమిట్స్, ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం అను ఇద్దరు సభ్యులు కాలం చెల్లిన మావోయిస్ట్ నాయకుల స్వార్థపూరిత సిద్ధాంతాలతో





విసిగిపోయి జన జీవన స్రవంతిలో కలిసి సాధారణ ప్రశాంతమైన జీవితం గడపడానికి ఎస్పీ ములుగు, డా.పి.శబరీష్ ఐపీఎస్ 39-బీఎన్ సీఆర్పీఎఫ్ వారి ఆద్వర్యంలో ఏఎస్పీ ఏటూరునాగారం,శివం ఉపాధ్యాయ ఐపీఎస్ ఎదుట లొంగిపోయినారు. వీరిలో మడవి కొస తండ్రి దేవ అనే వ్యక్తి పూజారి కాంకేర్ (గామంకు చెందినవాడు. గత నాలుగు సంవత్సరాల (కితం నిషేధిత సి.పి.ఐ మావోయిస్టు పార్టీకి చెందిన ఏ సీఎం క్యాడర్ సోడి భు(ది అనే సిఎన్ఎం కమాండర్ మరియు ఏ సీఎం క్యాడర్ మంగు అనే మిలీషియా కమాండర్ యొక్క (పొద్బలంతో మావోయిస్ట్ పార్టీ యొక్క భావజాలానికి ఆకర్షితుడై నిషేధిత సి.పి.ఐ మావోయిస్టు పార్టీ యొక్క సి ఎన్.ఎం లో సభ్యుడిగా చేరి నాలుగు సంవత్సరాల నుండి పార్టీలో పనిచేస్తూ దళంతో పాటు తిరుగుతున్న (కమంలో (పస్తుతం కాలం చెల్లిన మావోయిస్ట్ నాయకుల స్వార్థపూరిత సిద్ధాంతాలతో విసిగిపోయి దానితో పాటు అడవిలో పోలీస్ క్యాంపులు పెద్ద మొత్తంలో ఏర్పాటు అవుతున్న నేపథ్యంలో మావోయిస్టు పార్టీని వీడి బయటకు వచ్చినాడు.అదేవిధంగా మడకం అలియాస్ సోడి జోగి గత రెండు సంవత్సరాల (కితం నిషేధిత సి.పి.ఐ మావోయిస్టు పార్టీకి చెందిన పూజారి కాంకేర్ ఆర్ పి సి సభ్యుడైన కురసం సమ్మయ్య యొక్క (పొద్బలంతో మావోయిస్ట్ పార్టీ యొక్క భావజాలానికి ఆకర్షితురాలై నిషేధిత సి.పి.ఐ మావోయిస్టు పార్టీలో మిలీషియా సభ్యురాలిగా చేరి రెండు సంవత్సరాల నుండి మావోయిస్ట్ పార్టీలో పనిచేస్తున్న (కమంలో పార్టీలో మహిళలపై జరుగుతున్న లైంగిక వేధింపులు, అఘాయిత్యాల భరించలేక మరియు (పస్తుతం కాలం చెల్లిన మావోయిస్ట్ నాయకుల స్వార్థపూరిత సిద్ధాంతాలతో విసిగిపోయి మావోయిస్టు పార్టీని వీడి బయటకు వచ్చినది.

తదుపరి ములుగు జిల్లా పోలీస్ వారు మీడియా వారి ద్వారా తెలిపారూ, నక్సల్స్ తమ సమస్యలను పరిష్కరించే సాకుతో అమాయక ప్రజలను ప్రభావితం చేసి దోపిడీ చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, వారిని తమ స్వార్థ ప్రయోజనాల కోసం ఉపయోగించుకుంటున్నారు. కావునా సిపిఐ (మావోయిస్ట్) పార్టీ యొక్క హానికరమైన భావజాలానికి అమాయక ప్రజలు బలి కాకూడదు.

దీనితోపాటు ప్రకటనలో తెలిపారు ఏమనగా, మావోయిస్టు సిద్ధాంతంతో పనిచేస్తున్న సీపీఐ (మావోయిస్ట్) పార్టీకి చెందిన యూజీ క్యాడర్ లు అందరికీ ప్రభుత్వం యొక్క సరెండర్-కమ్-రిహాబిలిటేషన్ విధానాన్ని సద్వినియోగం చేసుకోవాలని సమాజంలో ప్రశాంతమైన జీవితాన్ని గడపడానికి జన జీవన స్రవంతిలో చేరాలని కోరారు.ఈ కార్యక్రమంలో సి.ఆర్.పి.ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ శ్రీనివాస్, వెంకటాపురం సి.ఐ ఆఫ్ పోలీస్ బండారి కుమార్, వెంకటాపురం ఎస్. ఐ ఆఫ్ పోలీస్, కె. తిరుపతి రావు, వెంకటాపురం ఎస్. ఐ ఆఫ్ పోలీస్-%××% డి. నరసింహ స్వామి సివిల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలు నెరవేర్చవంతవరకు ఉద్యమాన్ని ఆపేది లేదు



**సాక్ష్యం న్యూస్ జనగామ** జిల్లా డిస్టిక్ బ్యూరోజనగామ జిల్లా పర్యటనకు విచ్చేసి జిల్లా ప్రజలను మళ్లీ మభ్య పెట్టేందుకు వస్తున్న సందర్భంగా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీ సౌడ రమేష్ గారి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించి ఇచ్చిన హామీలు నెరవేర్చాకే జనగామ జిల్లాకు రావాలని లేనిపక్షంలో ఇక్కడికి వచ్చే అర్హత లేదని సకాలంలో నీరు అందించక రైతు పొలాలను ఎండగొట్టి రైతులను అరిగోసలు పెడుతూ రాక్షసానందం పొందుతున్నటువంటి ముఖ్యమంత్రికి ఇక్కడికి వచ్చే అర్హత లేదని దిష్టిబొమ్మ దగ్ధం చేసి నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది...అనంతరం పోలీసు వారు అక్రమ అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కి తరలించడం జరిగింది.

## కాంగ్రెస్ శ్రేణుల నిరసన ర్యాలీ



**సాక్ష్యం న్యూస్ సదాశివపేట** సంగారెడ్డి జిల్లా సదాశివపేట టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ గ తూర్పు జయప్రకాష్ రెడ్డి అదేశాల మేరకు సదాశివపేట పట్టణ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో నిరసన ర్యాలీ శాసనసభ లో బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి స్పికర్ పై అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి బసవేశ్వర చౌక్ సిద్దపూర్ గౌని మిదుగా బస్టాండ్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించి కెటిఆర్ జగదీష్ రెడ్డి దిష్టి బొమ్మలను దహనం చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో సిడిసి చైర్మన్ గడీల రాంరెడ్డి పట్టణ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చాట్ల సిద్దన్న మాజీ కౌన్సిలర్ లు ఆత్మ కమిటీ డైరెక్టర్ లు మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు ప్రజా ప్రతినిధులు ముఖ్య కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



**నారాయణఖేడ్ నియోజకవర్గం మార్చ్ 16(సాక్ష్యం న్యూస్ )** శంకరంపేట్(అ)పట్టణ కేంద్రంలో ఈరోజు మండలంలోని ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించి... శంకరంపేట్(అ)మండలంలోని అన్ని గ్రామాలకు గత ప్రభుత్వంలో జమ్మికుంట, చీలపల్లి, ఆరేపల్లి, గోపన వెంకటాపూర్, కోళ్లపల్లి బూరుగుపల్లి నుండి దానంపల్లి వరకు, మాడిశెట్టిపల్లి, శివాయ పల్లి, వీరోజిపల్లి, కొత్తపేట గ్రామాలకు బీటి రోడ్లు మంజూరు చేయించామని కానీ ప్రస్తుత ప్రభుత్వం వాటన్నిటినీ క్యాన్సల్ చేసిందని ఒక్క కొత్తపేట కు మాత్రం మళ్ళీ కొత్త గా మంజూరు చేశారని చెప్పారు. మండలంలోని. కమలాపూర్, బూరుగుపల్లి, మల్కాపూర్ తండాలకు కూడా వీటి రోడ్లు మంజూరు చేయగా వాటన్నింటినీ కూడా క్యాన్సల్ చేశారని చెప్పారు కట్టెల వెంకటాపూర్ కు ఎన్నో సంవత్సరాల నుండి ఎవరు కూడా బీటి రోడ్డు మంజూరు చేయకున్న తాను మంజూరు చేసిన బీటీ రోడ్డు పనులను ఆపివేశారని చెప్పారు. దళితులకు గతం ప్రభుత్వంలో దళిత బంధు వచ్చి వారి అకౌంట్లో కొంత అమౌంటు మంజూరు అయి ఉన్న కానీ ప్రస్తుత ప్రభుత్వం దళితులకు చిన్న చూపు చూస్తుందని వాటిని వెంటనే విడుదల చేయాలని చెప్పారు.గత ప్రభుత్వంలో ప్రభుత్వ పట్టాలు పొందిన గృహలక్ష్మి పథకం కింద మంజూరు అయిన నిరుపేదల ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని చెప్పారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను మరిచిపోయిందని.. మహిళలకు పూర్తిగా మోసం చేసిందని దుయ్యబట్టారు.

## అనాథ, అంధ, వికలాంగుల విద్యార్థులకు మెడిటేషన్‌పై అవగాహన కల్పించిన సేవా పరమో ధర్మ సంస్థ




**మల్కాజిగిరి, అల్వాల్ మార్చ్ 16 (సాక్ష్యం న్యూస్)** మల్కాజిగిరి నియోజకవర్గం పరిధిలోని సఫీల్ గూడ బలరాం నగర్ కాలనీలో అనాథలు, అంధులు, వికలాంగుల వసతి గృహం నిర్వహిస్తున్న మాతృ ఫౌండేషన్ లో ఇంటర్, డిగ్రీ, పిజి, చదువుతున్న వివిధ జిల్లాల నుండి వచ్చిన అంధ, వికలాంగులు, అనాథ విద్యార్థులు ఉన్నారు.సేవ పరమో ధర్మ సమస్త వ్యవస్థాపకులు విజయ్ కుమార్ గైక్వాడ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మెడిటేషన్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థులకు వస్త్రములు, అల్పాహారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మీడియా ప్రతినిధి మేడ మల్లేశం, ఫౌండేషన్ సభ్యులు నర్సింగ రావు , రహ్మత్, సందీప్ కాంబ్లే,సోనీ జాదవ్, జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## శివంపేట మండల కేంద్రంలో కేటీఆర్ జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మలు దగ్ధం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో!!



**సాక్ష్యం న్యూస్ ,శివంపేట.** శివంపేట మండల కేంద్రంలోని నర్సాపూర్ తూప్రాన్ ప్రధాన రహదారి పైన టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరియు మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మలను టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పిలుపుమేరకు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ శాసనసభ సభాపతి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను దళితుడని ఓరవలేక ఏకవచనంతో మాట్లాడి సభ మర్యాదలను తుంగలో తొక్కినందుకు నిరసనగా కేటీఆర్ మరియు జగదీశ్ రెడ్డి ల దిష్టిబొమ్మలను దగ్ధం చేశామని శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా, శివంపేట్ మండల పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి, శివంపేట మండలం సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు లావణ్య మాధవరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొడకంచిశ్రీనివాస్ గౌడ్, వారాల గణేష్, దొంతిశ్రీనివాస్, శివంపేట మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు దిష్టిబొమ్మ దగ్ధం కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ముదిరాజులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మర్చి 16 సాక్ష్యం న్యూస్** రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజులను ఆదుకోవాలని మహబూబాబాద్ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు జిల్లా సహదేవ్ కోరారు ఆదివారం నాడు మరిపెడ మున్సిపాలిటీలో ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ ను కలిసి వారు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ ప్రతి ఏటా ముదిరాజులకు ప్రభుత్వం అందించే చేప పిల్లల పంపిణీకి బదులుగా నగదు రూపంలో సొసైటీలకు సహాయం చేయడం ద్వారా ముదిరాజులు నాణ్యమైన చేప పిల్లలను ఎంపిక చేసుకొని మంచి ఉత్పత్తి చేయడం ద్వారా లాభాలు పొందే అవకాశం ఉంటుంది అన్నారు. అదేవిధంగా ఆరుగాలం కష్టపడి పెంచిన చేప పిల్లలు దొంగల పాలు కావడం చాలా బాధాకరమైన విషయం అన్నారు, ఇట్టి విషయమై ప్రభుత్వం చొరవ తీసుకొని చేపల సంరక్షణకు చర్యలు చేపట్టి దొంగలను కట్టడి చేసి ముదిరాజుల బతుకులకు బాసటగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర ఉపాధ్యక్షులు నీలం దుర్గేష్ ముదిరాజ్,జిల్లా కార్యదర్శులు మారబోయిన రాం భద్రం,పంజా వెంకన్న , పిట్టల ధనుంజయ్,ఏదరా బోయిన సూరయ్య,మరిపెడ మండల అధ్యక్షులు బయ్య ఉపేందర్, లింగాల పిచ్చయ్య, గంగరబోయిన శ్రీనివాస్,మారబోయిన లక్ష్మి నారాయణ, ఆంజనేయులు...తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**ఆర్థిక వనరులు పెంచి. పేదలకు అండగా నిలుస్తాం**

**సంక్షేమ పథకాల అమలులో రాజీ పడేదే లేదు**

**రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**



**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్):** పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అన్నారు. జిల్లాలోని ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గంలోని శివునిపల్లి వద్ద ఏర్పాటు చేసిన ప్రజాపాలన ప్రగతి బాట బహిరంగ సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి మాట్లాడుతూ. రాష్ట్రంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామన్నారు. గత పాలకులు అప్పుల కుప్పగా రాష్ట్రాన్ని మార్చారన్నారు. వరంగల్ జిల్లాకు ఒక ప్రత్యేక స్థానం ఉందని, ఓరుగల్లుకు ఒక చరిత్ర ఉందని, అలాగే ఎందరో మహనీయుల పోరాటాల గడ్డ ఓరుగల్లు అని అన్నారు. హైదరాబాదుకు ధీటుగా రెండో నగరంగా వరంగల్ జిల్లాను అభివృద్ధి చేస్తామని, ఇప్పటికే రూ. 6500 కోట్లు ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధికి కేటాయించామని స్పష్టం చేశారు. ఈ మారుమూల ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గానికి ఇచ్చిన హామీ ప్రకారం రూ. 800 కోట్లను పలు అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు కేటాయించడం జరిగిందని అన్నారు. అభివృద్దే లక్ష్యంగా ఈ ప్రభుత్వానికి ఆదర్శంగా నిలవాలన్నారు. అదే విధంగా వరంగల్ జిల్లాకు మామునూర్ విమానాశ్రయం, కాజీపేట రైల్వే కోచ్ ప్రత్యేక కృషి వల్ల వచ్చిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. గత కాంగ్రెస్ పాలనలో ఎన్నో అద్భుతమైన ప్రాజెక్ట్ లు చేపట్టి, లక్షల ఎకరాలకు సాగు నీరు అందించామన్నారు.గత ప్రభుత్వం 8 లక్షల 29 వేల కోట్ల అప్పులు అప్పగించిందని, ఆర్థిక పరిస్థితి బాగోలేనప్పటికీ కూడా ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామన్నారు. తెలంగాణ సాధనలో తొలి, మలి దశలో ఎన్నో ఆటుపోట్లు, అవమానాలతో రాష్ట్ర సాధనకు అహర్నిశలు కృషి చేసిన మహనీయులు కొండా లక్ష్మణ్ బాపూజీ, ప్రొఫెసర్ జయశంకర్ సర్ తెలంగాణ జాతిపితలుగా నిలుస్తారని తెలిపారు.తెలంగాణ ఉద్యమంలో వరంగల్ పాత్ర కీలకమని, అందుకే వరంగల్ అంటే నాకు ప్రత్యేక అభిమానమన్నారు. వరంగల్ ను హైదరాబాద్ కు పోటీపడేలా అభివృద్ధి చేస్తామన్నారు. రాంపూర్ డంపింగ్ యార్డు సమస్య త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.(1289) మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల మాఫీ కింద 92 కోట్ల 74 లక్షల చెక్కును పంపిణీ చేశారు. అలాగే బ్యాంకు లింకేజ్ కింద రూ. వంద కోట్ల చెక్కును మహిళా సంఘాల సభ్యులకు అందజేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికిన మంత్రులు, ప్రజాప్రతినిధులు,జిల్లాలోని ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గంలోని శివునిపల్లి సభా ప్రాంగణం నుంచి ప్రజాపాలన ప్రగతి బాట కార్యక్రమం వేదిక వద్దకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ని ఘనంగా స్వాగతించారు. ఒగ్గు కళాకారుల నృత్యంతో, బంజారా కళాకారుల థింసాతో, డప్పు వాయిద్యాల నడుమ ఘనంగా మంత్రులు, ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్లు, ఉన్నతాధికారులు స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి జ్యోతి ప్రజ్వలన గావించిన అనంతరం రాష్ట్ర గీతాలాపనలో పాల్గొని, సభనుద్దేశించి ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పంచాయతీరాజ్ & గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ ( సీతక్క), ఇన్చార్జి మంత్రి, రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, వరంగల్ ఎంపీ కడియం కావ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, ఘనపూర్ (స్టేషన్) శాసనసభ్యులు కడియం శ్రీహరి, పాలకుర్తి శాసనసభ్యులు మామిడాల యశస్వినీ రెడ్డి, వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్, వివిధ కార్పొరేషన్ ల చైర్మన్ లు, ప్రజాప్రతినిధులు, జిల్లా, పోలీసు అధికారులు, అధిక సంఖ్యలో ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ఫ్లవర్ స్కూల్‌లో పరీక్షా ప్యాడ్లు, పెన్నులు పంపిణీ



**విద్యార్థులు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలి**
**హ్యూమన్ రైట్స్ డిఫెండర్ హమీద్ షేక్**

మిర్యాలగూడ మార్చి16 సాక్ష్యం: విద్యార్థులు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలని,ఎట్టి పరిస్థితుల్లో తమ స్థైర్యాన్ని కోల్పోవద్దని ప్రఖ్యాత సోషల్ సర్వీస్ ఆర్గనైజర్, హ్యూమన్ రైట్స్ డిఫెండర్ హమీద్ షేక్ కోరారు. ఆదివారం మిర్యాలగూడ పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ లోన్యూ కంబాల శివలీల ఫౌండేషన్ వ్యవస్థాపకులు కంబాల శివలీల, ఫౌండేషన్ సభ్యులు ఏర్పుల మహేశ్వర రావు, గజల స్వరూపా రాణి, ఆర్ఎంపీ దాసోజు కృష్ణమా చారి, బాల మాధవి ఆర్థిక సాయంతో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లు, పెన్నులు పంపిణీ కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ జయరాజ్ తో కలిసినిర్వహించారు. అనంతరం హమీద్ షేక్ మాట్లాడారు. పబ్లిక్ పరీక్షలు అసన్నమవుతున్న నేపథ్యంలో విద్యార్థులంతా ప్రణాళికాబద్ధంగా పరీక్షలకు హాజరయ్యేందుకు సన్నద్ధం కావాలని కోరారు.విద్యార్థులంతా మానసిక ఒత్తిడి నుంచి దూరంగా ఉండాలని, ప్రణాళికాబద్ధంగాపాఠ్యాంశాలను చదువుకోవాలని సూచించారు. నిరంతర ప్రక్రియగా తరగతిలో నేర్చుకున్న అంశాలపై పునశ్చరణ చేపట్టాలని కోరారు. సంబంధిత విషయానికి సంబంధించిన ఉపాధ్యాయుల మార్గదర్శనం తీసుకొని పబ్లిక్ పరీక్షల్లో అద్భుత ఫలితాలను సాధించాలని ఆకాంక్షించారు. శ్రమ నీ ఆయుధమైతే విజయం నీ బానిస అవుతుందని మహాత్మాగాంధీ చెప్పిన సూక్తిని ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని హమీద్ షేక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యూ కంబాలశివలీలఫౌండేషన్ సభ్యురాలు సీహెచ్ లక్ష్మీ బాయి, లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ పాఠశాల అధ్యాపక బృందం, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు

శివలీల కార్యక్రమాలు భేష్. నల్లగొండ జిల్లాలో కనగల్లు మండలంలోనిక నగల్లు గ్రామానికి చెందిన రిజిస్టర్డ్ మెడికల్ ప్రాక్టీషియనర్ (ఆర్ ఎంపీ),న్యూ కంబాల శివలీల ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు కంబాల శివ లీల కార్యక్రమాలు భేష్ అని ప్రఖ్యాత సోషల్ సర్వీస్ ఆర్గనైజర్, హ్యూమన్ రైట్స్ డిఫెండర్ హమీద్ షేక్ అభివర్ణించారు. ఆమె నిర్వర్తిస్తున్న అనేక సేవా కార్యక్రమాలు ప్రముఖుల మన్ననలను పొందుతున్నాయని అన్నారు. న్యూ కంబాల శివలీల ఫౌండేషన్ ద్వారా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో సేవలు విస్తరించేందుకు ప్రత్యేక కార్యాచరణకు రూపకల్పన చేయనున్నట్లు తెలిపారు. సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం ఈసీ మెంబర్ గా వ్యవహరిస్తున్న కంబాల శివలీల...కోవిడ్ లాంటి విపత్కర పరిస్థితుల్లో అనేకకుటుంబాలకు బియ్యం, నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. రక్తదానం శిబిరాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. నల్లగొండ జిల్లాలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్నపదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లు, పెన్నులు పంపిణీ చేశారు. ఎముకలు కొరికే చలి కాలంలో దుప్పట్లు పంపిణీ, బాటసారుల దాహార్తిని తీర్చేందుకు మండుటెండల్లో మజ్జిగ పంపిణీ వంటి కార్యక్రమాలను నిర్వర్తిస్తున్నారు. ఆమె సేవా కార్యక్రమాలను గుర్తించిన పలు సంస్థలు ఆమెను గద్దర్ అవార్డు, సుభాష్ చంద్రబోస్, అనంత వైద్య రత్న, విశ్వశాంతి పురస్కారం (స్వర్ణ పతకం), అబ్దుల్ కలాం, సర్దార్ వల్లభభాయ్ పటేల్, పుడమి రత్న, డాక్టర్ బీఆర్ అంబేద్కర్, సామాజిక సేవా రత్న, మదర్ థెరిస్సా అవార్డు గ్రహీత, ఉత్తమ మహిళ, ఆదర్శ మహిళా, స్త్రీ శక్తి, సరోజినీ నాయుడు, సావిత్రి బాయ్ పూలేవంటి 100కు పైగా పురస్కారాలతో సత్కరించాయని అన్నారు. కంబాల శివలీలను మహిళామణులు ఆదర్శంగా తీసుకోవాలని హమీద్ షేక్ఆకాంక్షించారు.


## ధర్నా కార్యక్రమంలో పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి



**నారాయణఖేడ్ నియోజవర్గం మార్చ్ 16(సాక్ష్యం న్యూస్ )** టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మరియు గౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శేట్కర్ ఆదేశాల మేరకు దళితుల పట్ల చిన్నచూపు చూస్తున్న టిఆర్ఎస్ నాయకుల తీరును జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మ ను దహన కార్యక్రమం పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసీసీ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిర్వహించడం జరిగింది.ఆదివారం నాడు నారాయణఖేడ్ పట్టణ కేంద్రం లో ఈరోజు మొన్న జరిగిన అసెంబ్లీ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి ఏకవచనంతో మాట్లాడి సభ మర్యాదలను మంటగలిపారు మరియు గతంలో కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ కూడా ఒక దళిత బిడ్డ అని అసెంబ్లీ నుండి సస్పెండ్ చేశారు బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్నప్పుడు కూడా దళితుల పట్ల చిన్నచూపు చూశారు అధికారం కోల్పోయిన కూడా కాంగ్రెస్ పార్టీ దళితులకు ఒక మంచి స్థానం కల్పించి తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా ఒక దళిత బిడ్డను మరియు తెలంగాణ రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రిగా మరియు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గా కాంగ్రెస్ పార్టీ దళితులకు అవకాశం కల్పించింది ఇది చూసి ఓర్వలేక బిఆర్ఎస్ నాయకులు మరియు కెసిఆర్ గారు అసెంబ్లీ స్పీకర్ గా గడ్డం ప్రసాద్ ఒక దళిత బిడ్డ స్పీకర్ గా ఉండడం వలన ఆయనను అధ్యక్షా అని అసెంబ్లీలో పిలవడం ఇష్టం లేకనే కేసీఆర్ గారు అసెంబ్లీకి రావడంలేదని దళిత నాయకులు ఆరోపించారు అందుకుగాను ఈరోజు జగదీశ్వర్ రెడ్డి మాజీ మంత్రి దళితుల పట్ల చేసిన ఆరోపణ నేపథ్యంలో వారి దిష్టి బొమ్మను దాహనం చేసి ఇంకెప్పుడు ఏ నాయకుడైన దళితుల పట్ల చిన్నచూపు చూసి మాట్లాడాం గాని దళితులను కించ పరిచే విధంగా మాట్లాడితే ఇంకా పెద్ద ఎత్తున ఉద్యమం చేసి బిఆర్ఎస్ నాయకులను రోడ్లపై తిరగకుండా చేస్తామని దళిత నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ నాయకులు ఎస్ టి సి నాయకులు దళిత నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## హరీష్ రావు ఇచ్చిన డబుల్ బెడ్ డ్రూమ్ ఇల్లే నా ఉద్యోగాలకు స్ఫూర్తి

- **మంచి చదివి నల్గురికి ఆదర్శం గా నిలవాలి అన్న మాటకు సల్మా నిద ర్శనం గా చూపింది..**
- **నాలుగు ఉద్యోగాలు సాదించిన నిరుపేద యువతిని అభినందిం చినా మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ..**



**సిద్దిపేట సాక్ష్యం న్యూస్ :** బిఆర్ఎస్ ప్రభుత్వం లో కెసిఆర్ నగర్ లో నాకు హరీష్ రావు ఇచ్చి న డబుల్ బెడ్ డ్రూమ్ ఇల్లే నాకు స్ఫూర్తి అని నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలు లు సాధిం చిన సల్మా నేహ అన్నారు.నాల్గు ఉద్యో గాలు సంపాదించి అ ఆనందం పంచు కోవాలని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీ ష్ రావు ని సిద్దిపేట క్యాంప్ కార్యాల యంలో కల్సింది ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతు.. గతం లో మేము కిరా యి ఇంట్లో ఉండే వాళ్ళము అందుకు నాకు చదివేందుకు ఆర్థిక పరమైన టెన్షన్ లు,ఇంటి పరిస్థితులు ఇబ్బందు లు వచ్చేవి కానీ బిఆర్ఎస్ ప్రభుత్వం లో హరీష్ రావు డబుల్ బెడ్ డ్రూమ్ మంజూరు చేయడంలో ఒక స్థిరత్వం వచ్చింది.పేద కుటుంబం అయిన ఆర్థిక పరంగా ఇల్లు కిరాయి కట్టకుండా కొంత ఉపశమనం వచ్చింది.దానితో నాకు చ దువు కునేందుకు నాలో నాకె ఉత్సా హం వచ్చిందని బాధ్యత పెరిగింది ఎదో సాదించాలనె తపన నాలో కల్గిందని ఇది హరీష్ రావు డబుల్ బెడ్ డ్రూమ్ ఇవ్వడం వలన నేను నాలుగు ఉద్యో గాలు 2024లో గురుకులంలో శేరుపల్లి గ్రామం లోని మహాత్మ జ్యోతి రావు పూలె రెసిడెన్షియల్ స్కూల్,రెండవది ఫస్ట్ ర్యాంక్ లాంగ్వేజ్ పండిట్, మూడ వది సెకండ్ ర్యాంక్ స్కూల్ అసిస్టెంట్ దౌల్తాబాద్ మండలం ముబురాస్ పూర్ జిల్లా పరిషత్ పాఠశాల లో ఉపాధ్యాయురాలుగా ఉద్యోగం,నాల్గవది జూనియర్ లెక్చరర్ 2025 మార్చ్ 13 లో ఉద్యోగం హన్మకొండ లో సాధిం చాను అని చెప్పింది.హరీష్ రావు స్ఫూర్తి అన్నారు.

**హ్యాట్సఫ్ సల్మా నేహా..!!**

మంచిగా చదివి నలుగురికి ఆదర్శం గా నిలవాలి అన్న మాటను నిజం చేసిందని సల్మా నేహా ని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు.భర్త మెకానిక్ అని,భర్త కష్టం చూసి కుటుం బ పరిస్థితి చూసి ఒక వైపు కుటుంబ బాధ్యత మరో వైపు ఎదో సాదించాలని తపన తో కష్ట పడి చదివి నాలుగు ఉ ద్యోగాలు సంపాదించి ఎంతో మందికి ఆదర్శం నిలిచిందని సల్మా నేహా ను హరీష్ రావు మెచ్చుకున్నారు.నా లుగు ఉద్యోగాలు సాధించి ఎంతో మంది మధ్య తరగతి మహిళలలకు ఆదర్శమని యువతి,యువకులకు ఆదర్శం గా నిలిచిందని కొనియాడారు, సల్మా నేహా ను అందరు ఆదర్శం గా తీసుకోవాలన్నారు.ఈ సందర్బంగా ఆమెను శాలువా తో సత్కరించి అభినందించారు.



## గిరిజన చిన్ననాటి మిత్రునికి ఆర్థిక సహాయం అందజేసిన మిత్రులు!!

**సాక్ష్యం న్యూస్ ,శివంపేట.** శివంపేట మండల కేంద్రంలోని తలపల్లి గడ్డ తండా ధనావత్ రామచంద్రనాయక్ ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారని స్థానికుల ద్వారా చిన్ననాటి బాల్య రాంచందర్ నాయక్ కుటుంబానికి18702 రూపాయలు చిన్ననాటి బాల్యమిత్రులు అందజేశారు. బాల్య మిత్రులు బాలాజీ నాయక్, డాక్టర్ ఎల్ నారాయణ, వి కృష్ణ, కర్రె మోహన్, కర్ర గోవింద్, గణపతి రవికుమార్ మూడు రవి నాయక్ డి సికందర్ డి వసంత్ నాయక్ కే రాజేందర్ బి సికిందర్ అజయ్ రెడ్డి ఎస్ భాస్కర్ ఈ రాజిరెడ్డి రాజు రాథోడ్, భీమ్రావు నాయక్ డి రవికుమార్ రాథోడ్, డి సురేష్, అమర్ సింగ్ నాయక్ శివరాం నాయక్ దేవ్ సింగ్ నాయక్ పి సంతోష్ నాయక్, బబుల్నాథ్ నాయక్ తుకారం ఆర్టీసీ కండక్టర్, సంతోష్ శ్రీనివాస్ బాబురావు శ్రీను నాయక్ డి రవికుమార్, ప్రభుత్వ ఉద్యోగి సమన్వయకర్త భారతి సురేష్ నాయక్ తదితరులు ఆర్థిక సహాయం అందజేశారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు



**చిన్నకోడూరు/సిద్దిపేట సాక్ష్యం న్యూస్:** చిన్నకోడూరు మండల కేంద్రంలోని పలు కుటుంబాలను ఆదివారం రోజు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు పరామర్శించారు.రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ గన్ మెన్ గణేష్ ను,హమా లీ సంఘం అధ్యక్షులు మల్లేశం ఇటీ వల మృతి చెందగా వారి కుటుంబాన్ని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు పరామర్శించారు.మండలంలోని చౌడారం గాడి చెర్ల పల్లి గ్రామానికి చెందిన మాజీ రేషన్ డీలర్ రాజేశం తండ్రి ఇటీవల అనారోగ్యం తో మృతి చెందగా వారి కుటుంబాన్ని,మరియు అల్లీపూర్ గ్రామానికి చెందిన పార్టీ సీని యర్ నాయకులు రాజేశం గౌడ్ భార్య మాజీ సర్పంచ్ అనసూయ అనారో గ్యం తో మృతి చెందగా వారి కుటుం బాన్ని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## జనగామ జిల్లాలో పలు అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన

**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇవ్వాళ జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్లో పర్యటిం చారు. ఈ సందర్భంగా రూ. 800 కోట్ల అభివృద్ధి పను లకు సీఎం శంకుస్థాపనలు చేశారు. రూ.102.1 కోట్లతో మహిళాశక్తి పథకం ద్వారా స్వయం సహాయక సంఘాలకు మంజూరు చేసిన ఏడు ఆర్టీసీ బస్సులను లబ్ధిదారులకు అందజేశారు. వేదిక వద్ద వివిధ మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళా శక్తి స్టాళ్లను సందర్శించారు. అనంతరం ప్రజాపాలన బహిరంగ సభలో పాల్గొన్నారు. అనంతరం స్టేషన్ ఘనపూర్ శివారు శివునిపల్లిలో ప్రజా పాలన సభకు సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు.శివునిపల్లి వద్ద ప్రజాపాలన బహిరంగ సభలో దాదాపు 50 వేల మంది హాజరయ్యారు. స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరితో పాటు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు కూడా పాల్గొన్నారు. వేసవి ఎండల నేపథ్యంలో సభా ప్రాంగణంలో జర్మన్ టెక్నాలజీ టెంట్లను వేశారు.ఈ సందర్భంగా నియోజ కవర్గంలో రూ.200 కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ను ప్రారంభించారు. దీంతో పాటు.. రూ.12.9 కోట్లతో గోవర్ధనగిరి నుంచి చర్ల తండా వరకు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. వీటితో పాటు రూ.26 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ డివిజనల్ స్థాయి ఆఫీస్ కాంప్లెక్స్, రూ.45. 5 కోట్లతో ఘన్పూర్ లో 100 పడకల ఆస్పత్రి ఏర్పాటు, రూ.5.5 కోట్లతో ఘన్పూర్ లో డిగ్రీ కాలేజీ ఏర్పాటు వంటి పనుల్లో పాల్గొన్నారు. దేవాదుల ఎత్తిపోతల పథకం ఫేజ్2లో భాగంగా రూ.148.76 కోట్లతో ఆర్ఎస్ ఘన్పూర్ ప్రధాన కాలువ సీసీ లైనింగ్ పనులు, రూ.25.6 కోట్ల వ్యయంతో స్టేషన్ఘన్పూర్ నియోకవర్గంలో 750 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనుల శంఖుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



**దేవరకొండ: కొండమల్లేపల్లి . మార్చ్ 16 (సాక్ష్యం)** కొండమల్లేపల్లి మండల కేంద్రంలో వివిధ కాలనిలో 90 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను శంకుస్థాపన చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.అనంతరం కొండమల్లేపల్లి మండల పరిధిలోని జానిగాని తండా గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయితీ కార్యాలయాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... దేవరకొండ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో గ్రామాలకు మహర్దశ వచ్చిందన్నారు. రాష్ట్రంలో గత పాలకుల చేతుల్లో నిరాదరణకు, నిర్లక్ష్యానికి గురైన అనేక గ్రామాలు కాంగ్రెస్ పాలనలో క్రమక్రమంగా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికే దిక్సూచిగా మారిందన్నారు.గ్రామాభివృద్ధి కోసం ఎల్లవేళలా కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను గ్రామ ప్రజలందరికీ చేరే విధంగా కృషి చేస్తామన్నారు.అనంతరం కొండమాల్లేపల్లి మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీరామ ట్రెడర్స్ (పెయింట్స్ & హార్డ్ వేర్) షాప్ ను ప్రారంభించి, షాప్ యజమానికి శుభాకాంక్షలు తెలిపడం జరిగింది.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి,నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, డి ఈ జీవన్, ఏ ఈ,మాజీ జడ్పీటీసీ సలహాదారుడు యుగంధర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వేమన్ రెడ్డి, మాజీ సింగిల్

## ముఖ్య మంత్రి సహాయ నిధి పేదింటికి వరం ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



**దేవరకొండ : మార్చ్ 16 (సాక్ష్యం)** దేవరకొండ పట్టణ పరిధిలోని ఎమ్మెల్యే అధికారిక క్యాంపు కార్యాలయంలో నియోజక వర్గంలోని వివిధ గ్రామాలకు సంబందించిన 173 మంది బాధితులకు మంజూరైన 30 లక్షల రూపాయల విలువ గల సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.తెలంగాణ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి అంకితభావంతో పనిచేస్తుందన్నారు. ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు, వైద్య చికిత్సల కోసం లేదా అత్యవసర సమయంలో ఆర్థిక సహాయం అవసరమైన సందర్భాల్లో సీఎం సహాయనిధి ద్వారా అందిస్తున్న సాయాన్ని వారు విశేషంగా కొనియాడారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి పేద కుటుంబానికి అండగా నిలబడే విధంగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని అన్నారు.ఈ నిధి ద్వారా అనేక కుటుంబాలకు జీవనోపాధి కోసం మద్దతు లభిస్తోందని, దాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద ఉచితంగా అందించే వైద్య సేవల పరిమితిని 5 లక్షల నుంచి 10 లక్షల రూపాయలకు ప్రభుత్వం పెంచింది అన్నారు.అనంతరం కొండమల్లేపల్లి మండలానికి సంబంధించిన కళ్యాణ లక్ష్మి మరియు షాది ముబారాక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి,మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దోంతం అలివేలు సంజీవ రెడ్డి,మున్సిపల్ మాజీ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ. కొర్ర రామ్ సింగ్ నాయక్. కొండల్ రెడ్డి. సురేందర్ రెడ్డి. వెంకటయ్య. మాజీ ఎంపిటిసి లు జడ్పిటిసిలు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కర్మ రహిత జీవన విధానాన్ని తెలిపే త్రైత సిద్ధాంత గ్రంథాలు



కోదాడ మార్చి 16 (సాక్ష్యం)ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు రచించిన త్రైత సిద్ధాంత గ్రంథాలు కర్మ రహిత జీవన విధానాన్ని తెలుపుతున్నాయని ప్రబోధ సేవా సమితి కోదాడ శాఖ అధ్యక్షుడు పోటు వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం హుజూర్ నగర్ పట్టణంలో ఇంటింటికి తిరిగి ధర్మ ప్రచారం చేశారు. సృష్టి ఏర్పడిన సమయంలో మానవుడు కర్మలు లేకుండా చేసుకొని దేవుడిలోకి ఐక్యం అయే విధానాన్ని సృష్టికర్త (దేవుడు) బహిర్గతం చేశాడన్నారు. అశ్రద్ధ, మాయ కారణంగా దేవుడి జ్ఞానం వైపు ఆసక్తి చూపకపోవడం వలన చేసే ప్రతి పనిలో కొత్త కర్మ అంటుకొని జన్మలకు కారణమవుతుందన్నారు. ఖాళీ చేతులతో ఒక జన్మ తీసుకున్న మనం శరీరాన్ని వదిలిపెట్టే సమయంలో కంటికి కనిపించని కర్మ మూటలను సంపాదించుకోవడం వలన ఆ కర్మలను అనుభవించడానికి ఎన్నో జన్మలెత్తాల్సి వస్తుందన్నారు. సృష్టిలో కర్మకు విరుగుడు దైవ జ్ఞానం మాత్రమేనని ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు స్పష్టం చేశారన్నారు. ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు త్రైత సిద్ధాంతం ఆధారంగా భగవద్గీత, బైబిల్, ఖురాన్ లతో పాటు 100కి పైగా గ్రంథాలు రచించాడని, చదివి కర్మలు లేకుండా చేసుకుంటే దేవుడిలోకి ఐక్యం అవుతామన్నారు. ప్రచారంలో వంగాల మహేష్, విజయ, ముత్తవరపు శైలజ, జాస్తి శివరామకృష్ణ, దైద శ్రీనివాస్, నర్సింహారావు పాల్గొన్నారు.

## ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం

మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఎంపీ రఘువీర్ రెడ్డి.

**కోదాడ మార్చి 16 (సాక్ష్యం)** కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగుల, విశ్రాంతి ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వమని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో కోదాడ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి క్రీడా సాహిత్య సాంస్కృతిక ఉత్సవాల ప్రారంభ సమావేశంలో ఎంపీ రఘువీరారెడ్డితో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు విశ్రాంత ఉద్యోగులంతా తమ కుటుంబ సభ్యులైన అన్నారు తాను ఒక విశ్రాంతి ఉద్యోగినేనని తనకు కూడా సంఘంలో సభ్యత్వం ఇవ్వాలన్నారు గత ఎన్నికల్లో విశ్రాంత ఉద్యోగుల సంఘం కాంగ్రెస్ ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు ప్రకటించిందని విశ్రాంత ఉద్యోగులకు రుణపడి ఉంటామన్నారు విశ్రాంత ఉద్యోగుల డిమాండ్లన్నీ న్యాయమైనవేనని పరిష్కరించేందుకు తప్పకుండా కృషి చేస్తానన్నారు ఎన్ని ఇబ్బందుల్లో ఉన్న ప్రతినెల మొదటి తేదీనే పెన్షన్ జీతాలు అందిస్తున్నామన్నారు గత ప్రభుత్వంలో పింఛన్దారులు పింఛన్ కోసం ఇబ్బందులు పడ్డారని గుర్తు చేశారు అధికారంలోకి వచ్చిన 15 నెలల్లో 55 వేల పోస్టులు భర్తీ చేశామని 11 టీచర్ పోస్టులు నింపామన్నారు గత పది ఏళ్లలో టీచర్ల ప్రమోషన్లు బదిలీలు జరగలేదని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సీనియారిటీ ఆధారంగా ఎటువంటి పైరవీలు లేకుండా పారదర్శకంగా పదోన్నతులు బదిలీలు చేశామన్నారు అన్ని శాఖల్లో పదోన్నతులు బదిలీలు పారదర్శంగా చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం దేని అన్నారు. ఎంపీ రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో తనకు సంపూర్ణ మద్దతు ఇచ్చి రికార్డు స్థాయి మెజారిటీతో గెలిపించారని విశ్రాంత ఉద్యోగుల సమస్యలను మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహకారంతో పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు అనంతరం తన నిధుల నుండి గరి డే పల్లి విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనానికి 5 లక్షల నిధులు కేటాయించారు అంతకుముందు విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆల్ ఇండియా జనరల్ సెక్రటరీ డా. సుధాకర్ మాట్లాడారు. రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య మాట్లాడుతూ అందరి సహకారంతో రాష్ట్రస్థాయిలో మూడు రోజులపాటు కోదాడలో క్రీడా సాంస్కృతిక సాహిత్య ఉత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు వంగవీటి రామారావు టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీనారాయణ రెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బషీర్ విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దామోదర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి బొల్లు రాంబాబు, క్లబ్ అధ్యక్షులు పట్టాభి రెడ్డి వినపల్లి శ్రీనివాసరావు ఉన్నారు.



# అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన



**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :**తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇవ్వాళ జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్లో పర్యటించారు. ఈ సందర్భంగా రూ. 800 కోట్ల అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపనలు చేశారు. రూ.102.1 కోట్లతో మహిళాశక్తి పథకం ద్వారా స్వయం సహాయక సంఘాలకు మంజూరు చేసిన ఏడు ఆర్టీసీ బస్సులను లబ్ధిదారులకు అందజేశారు.వేదిక వద్ద వివిధ మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళా శక్తి స్టాళ్లను సందర్శించారు. అనంతరం ప్రజాపాలన బహిరంగ సభలో పాల్గొన్నారు. అనంతరం స్టేషన్ ఘనపూర్ శివారు శివునిపల్లిలో ప్రజా పాలన సభకు సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు.శివునిపల్లి వద్ద ప్రజాపాలన బహిరంగ సభలో దాదాపు 50 వేల మంది హాజరయ్యారు. స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరితో పాటు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు కూడా పాల్గొన్నారు. వేసవి ఎండల నేపథ్యంలో సభా ప్రాంగణంలో జర్మన్ టెక్నాలజీ టెంట్లను వేశారు.ఈ సందర్భంగా నియోజ కవర్గంలో రూ.200 కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ను ప్రారంభించారు. దీంతో పాటు.. రూ.12.9 కోట్లతో గోవర్ధనగిరి నుంచి చర్ల తండా వరకు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. వీటితో పాటు రూ.26 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ డివిజనల్ స్థాయి ఆఫీస్ కాంప్లెక్స్, రూ.45. 5 కోట్లతో ఘన్పూర్ లో 100 పడకల ఆస్పత్రి ఏర్పాటు, రూ.5.5 కోట్లతో ఘన్పూర్ లో డిగ్రీ కాలేజీ ఏర్పాటు వంటి పనుల్లో పాల్గొన్నారు. దేవాదుల ఎత్తిపోతల పథకం ఫేజ్2లో భాగంగా రూ.148.76 కోట్లతో ఆర్ఎస్ ఘన్పూర్ ప్రధాన కాలువ సీసీ లైనింగ్ పనులు, రూ.25.6 కోట్ల వ్యయంతో స్టేషన్ఘన్పూర్ నియోకవర్గంలో 750 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశారు.

## దళితల పట్ల బీఆర్ఎస్ చిన్నచూపు

: ఎమ్మెల్యే నాయిని

**కేటిఆర్ జగదీశ్ రెడ్డి దిష్టిబొమ్మలు దగ్ధం చేసి నిరసన తెలిపిన కాంగ్రెస్**



**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం) :** అసెంబ్లీలో స్పీకర్ పై బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి పై సస్పెండ్ చేయడం సరైన నిర్ణయం అని,దళిత ప్రజా ప్రతినిధుల పట్ల చులకన భావంతో మాట్లాడిన జగదీశ్ రెడ్డి వాక్యాలను సమర్థిస్తున్న కేటిఆర్,హరీష్ రావు ఆంతర్యంలో దళితల పట్ల చిన్నచూపు చూస్తున్నారని వరంగల్ పశ్చిమ నియోజక వర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అగ్రహం వ్యక్తం చేశారు.ఆదివారం టీపీసీసీ పిలుపు మేరకు హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నా కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్యే నాయిని ,కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాం రెడ్డి పాల్గొన్నారు.పార్టీ కార్యాలయం నుంచి అశోక జంక్షన్ వరకు ర్యాలీగా వచ్చి కేటిఆర్,జగదీశ్ రెడ్డి దిష్టి బొమ్మలను దగ్ధం చేశారు.అనంతరం ఎమ్మెల్యే నాయిని రాజెందర్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ ఎస్ పార్టీ కనీస ప్రతిపక్ష పాత్ర పోషించడం కూడా రావడం లేదన్నారు.ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన బీసీ కులగణన సర్వేలో కేసీఆర్,కేటిఆర్,హరీష్ రావు పాల్గొనలేదని విమర్శించారు.రాజ్యాంగా బద్ధమైన పాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు.ప్రజా ప్రభుత్వ పాలనకు సలహాలు ఇవ్వాల్సింది పోయి సోషల్ మీడియా వేదికగా రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారని మండిపడ్డారు.సాక్ష్యాత్తు ముఖ్యమంత్రి కుటుంబాన్ని సైతం తమ రాజకీయ లబ్ధి కోసం సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారని ధ్వజమెత్తారు.మీడియా ముసుగులో డబ్బులకు అమ్ముడు పోయి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు.దొంగ యూట్యూబ్ ఛానల్ ల ద్వారా అవాస్తవాలను వాస్తవాలుగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యాకారులుగా చెప్పుకుని శవాల మీద పేలాల రాజకీయం చేస్తున్నారని అన్నారు.మీ పదేళ్ల కాలంలో తెలంగాణ రాష్ట్రాన్ని విస్మరించారు.ఉద్యమకారులను,వరంగల్ జిల్లా అభివృద్ధిని విస్మరించిన మీరు అధికారం పోగానే లౌక్యం కోల్పోయి మాట్లాడుతున్నారని విమర్శించారు,మీ ఊకదంపుడు ఉపన్యాసాలకు ప్రజలు బుద్ధి చెబుతారని హెచ్చరించారు.అసెంబ్లీలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి ఏకవచన సంబోధన మీరు సమర్థిస్తారా అని ప్రశ్నించారు.కేసిఆర్,కేటిఆర్ కు మొదటి నుంచి బడుగు బలహీన వర్గాల పట్ల,బడుగు బలహీన ప్రజా ప్రతినిధుల పట్ల చిన్న చూపే ఉందని అన్నారు.జగదీశ్ రెడ్డి సస్పెండ్ చేస్తే కేటిఆర్,హరీష్ రావులు ధర్నా దిగడంలో ఆంతర్యం ఏమిటో ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జగదీష్ రెడ్డి,కేటీఆర్,హరీష్ రావ్‌ల దిష్టి బొమ్మలు దహనం



**–దళితులను అవమాన పరుస్తున్న బిఆర్ఎస్ జగదీష్ రెడ్డి నీ వెంటనే భర్తరఫ్ చేయాలి**

**– మండల కాంగ్రెస్ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్**

**చిన్నకోదూరు/సిద్దిపేట సాక్ష్యం న్యూస్ :** శాసన సభ స్పీకర్ దళిత బిడ్డ గద్దం ప్రసాద్ ని శాసనసభలో ఈ సభ నీ సొంతం,నీ జాగిరి కాదు అని అహంకా రం తో మాట్లాడిన కుచకుంట్ల జగదీష్ రెడ్డి నీ,అందుకు సహకరించిన కేటీ ఆర్,హరీష్ రావ్ లను వెంటనే శాసన సభ నుండి భర్తరఫ్ చేయాలనీ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ డిమాండ్ చేశారు.ఈ సంద ర్భంగా పీసీసీ అధ్యక్షులు మహేష్ కు మార్ గౌడ్ మరియు సిద్దిపేట నియో జకవర్గ ఇంచార్జ్ పూజల హరీ కృష్ణ ల ఆదేశాల మేరకు చిన్నకోదూరు మండ ల కేంద్రం లో జగదీశ్వర్ రెడ్డి,కేటీఆర్, హరీష్ రావ్ ల దిష్టి బొమ్మను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడు తూ తెలంగాణ ఏర్పాటు తరువాత బిఆర్ ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే దళితుణ్ణి ముఖ్య మంత్రి చేస్తానని మాట ఇచ్చిన కేసీఆర్ మాట తప్పడ మే కాకుండా ఒక దళితుడు ఉప ము ఖ్య మంత్రి అయితే ఓర్వలేక మంత్రి పదవి నుండి తొలగించి దళితులను రెండవసారి మోసం చేసారు అని గుర్తు చేసారు.దళితులకు మూడు ఎకరాల భూమి అని,దళిత బంద్ అని ఇలా అనేకసార్లు దళితులపై వివక్షత చుపారని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ గానే దళితులపై వున్నా చిత్త శుద్ధితో ఉప ముఖ్య మంత్రి పదవి మరియు శాసన సభ స్పీకర్ పదవి దళిత నాయకులకు ఇచ్చి గౌరవించిందిఅ న్నారు.అల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షత పదవి కూడా ఒక దళిత నాయకుడికి ఇచ్చి దళితులపై వున్నా చిత్తశుద్ధినీ కాంగ్రెస్ పార్టీ తెలియజేసిందన్నారు.దేశ చరిత్రలోనే ఏ ప్రభుత్వం చేయని విధంగా సుప్రీం కోర్టు ఆదేశాల తో ఎస్సి వర్గీకరణ అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి సీఎం రేవంత్ రెడ్డి కే దక్కుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉప అ ధ్యక్షులు,సందబోయిన పరశురాం, సెక్ర టరీ కొరిమి రాజు,ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ పొన్నాల రాజేష్,యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు ఉడుత ప్రశాంత్,ఫిషర్ మెన్ జిల్లా కార్యదర్శి గుండు వెంకట్,యూత్ కాంగ్రెస్ మండల మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తిని గణేష్,నాయకులు నముండ్ల వినోద్,కాల్వ జగన్,కోమ్ము ఎల్లయ్య, గుడిమల్ల మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

## స్పీకర్‌కి బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్‌రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలి

**–సిద్ధిపేట లోని పాత బస్టాండ్ వద్ద బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం**

**–సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షు డు అత్తు ఇమామ్**



**సిద్ధిపేట సాక్ష్యం న్యూస్:** స్పీకర్ గడ్డం ప్రసాద్ ను అవమానపరి చిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ డిమాండ్ చేశారు. సిద్ధి పేటలోని పాత బస్టాండ్ వద్ద పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో స్పీకర్ గడ్డం ప్రసా ద్ ను అవమానపరిచేలా వ్యాఖ్యలు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డికి వత్తాసు పలుకుతున్న బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు.ఈ సందర్భం గా అత్తు ఇమామ్ దరిపల్లి చంద్రం మార్గ సతీష్ గౌడ్ ముద్దం లక్ష్మి సాకి ఆనంద్ మాట్లాడుతూ 10 సంవత్సరా లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు కనీసం సభ మర్యాదను పాటించడం లేదు అని అన్నారు.పది సంవత్సరాలు అధికారంలో ఉన్న కెసి ఆర్ ప్రభుత్వంలో ప్రతిపక్షంగా ఉన్న కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఇలాగే వ్యవహరిం చారా అని అన్నారు.ప్రజా సమస్యలపై శాసనసభలో ప్రభుత్వం దృష్టికి తీసు కురావాల్సింది పోయి రోడిలాగా ఎమ్మె ల్యేలు వ్యవహరిస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీలో దళిత నాయకులకు ఇచ్చే మర్యాద ఇదేనా అని అన్నారు. బీఆర్ఎస్ నాయకులకు అధికారం పోగానే మతిభ్రమించిందని నిరాశ నిస్ స్పృహతో అర్థం పర్థం లేకుండా మాట్లా డుతున్నారని అన్నారు.అలా మాట్లా డుతున్న ఎమ్మెల్యేలను ఎర్రగడ్డలోని మెంటల్ ఆసుపత్రికి తరలించి వైద్యం అందించాలని అన్నారు.ప్రజా సమస్య లపై మాట్లాడని బిఆర్ఎస్ కు ప్రతిపక్షంలో ఉండే అర్హత కూడా లేదు అని అ న్నారు.ప్రజలను తప్పుదోవ పట్టించేం దుకు బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ నాయకులపై రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు.టిఆర్ఎస్ నాయకులు చేస్తున్న వేషాలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. అహంకా రంతో విర్రవీగిన బీఆర్ఎస్ కు ప్రజలు ప్రతిపక్షంలో కూర్చోపెట్టిన కూడా తగ్గలేదని అన్నారు.మరోసారి కాంగ్రెస్ నా యకులు కార్యకర్తలపై ఎవరైనా రెచ్చ గొట్టే వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకు నేది లేదని హెచ్చరించారు.ఈ కార్యక్ర మంలో పిసిసి సభ్యులు గంప మహేం దర్ దాస అంజయ్య కౌన్సిలర్లు ప య్యావుల ఎల్లం రియాజుద్దీన్డిసిసి ప్రధాన కార్యదర్శి షాబుద్దీన్ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూజల గోపి,పట్టణ ప్రధాన కార్యదర్శి గ్యదా రి మధు,యువజన పట్టణ అధ్యక్షులు గయాజుద్దీన్ వహాబ్ అజ్మత్ సాయి ప్రతాప్ రాకేష్ జనార్ధన్,అనిల్ ,హర్షద్, నర్సింగ్,యాదవ్,ప్రశాంత్ ,మున్నా, మహేందర్,పుట్ల యేసు,గొట్టం కవిత, సీతా, బాలు గుండు రవితేజ, కావేరి, పద్మా రెడ్డి,ఎల్లవ్వ,సన రజిని,బీజాన్ బి తదితరులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్

**(సాక్ష్యం న్యూస్) మార్చి16 దంతాలపల్లి** ప్రతినిధిదంతాలపల్లి మండలం కుమ్మరి కుంట్ల గ్రామంలో జరిగే వల్లపు రాజు సుభద్రల కుమారుడు వల్లపు లోకేష్,ఉదయశ్రీ ల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్ వారి వెంట అయూబ్ పాష , బారాస మండల పార్టీ అధ్యక్షులు ధర్మారపు వేణు, మాజీ ఎంపీపీ ఒలాద్రి ఉమా మల్లారెడ్డి ,బారాస పార్టీ మండల యువజన అధ్యక్షులు వీరబోయిన కిషోర్ ,బారాస పార్టీ సోషల్ మీడియా మండల అధ్యక్షులు చిల్లా రామకృష్ణ బారాస నాయకులు రాచకొండ రామ్మూర్తి మంగి రామ్మూర్తి చామకూరి వెంకన్న కన్నా అంతయ్య తదితరులు పాల్గొన్నారు.

## అర్థ వెంకటరెడ్డి పల్లవి దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు



చౌటుప్పల్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అర్థ వెంకట్ రెడ్డి పల్లవి దంపతులకు వారి అభిమానులు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మరో వసంతం నిండిన మా అభిమాన నాయకుడు అర్థ వెంకట్ రెడ్డి అన్న వారి దాంపత్యం అను నిత్యం సుఖ సంతోషాలతో సాగిపోవాలని అమ్మవారిని ప్రార్థిస్తూ నేడు చౌటుప్పల్ మండలం ఆందోల్ మైసమ్మ దేవస్థానంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తు న్నామని తెలియజేశారు. అన్నా వదినల వైవాహిక జీవితం కలకాలం కన్నుల పండుగగా ఆయురారోగ్యాలతో జరుపుకో వాలని పత్రికా ప్రకటన ద్వారా వారికి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు

## ఒకేసారి రెండు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన వేణు



**కోదాడ మార్చి 16 (సాక్ష్యం)** పట్టణ పరిధిలోని లక్ష్మీపురానికి చెందిన మాణిక్యం కోటేశ్వరరావు, విజయ దంపతుల కుమా రుడు వేణు తన ప్రతిభను చాటుకున్నారు. ఒకేసారి గ్రూప్ 2, గ్రూప్ 3లలో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాడు. కాగా వేణు ప్రస్తుతం గ్రూప్ 4 ఉద్యోగిగా విధులు నిర్వహిస్తూనే పట్టుదలతో గ్రూప్స్ కు హాజరై రెండు ప్రభుత్వ ఉద్యోగాలు పొందడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## ప్రజా సమస్యలను పరిష్కరించాలి

* ఇంటింటి సర్వే లో డబ్బికార్ మల్లేష్



**మిర్యాలగూడ డివిజన్ మార్చి 16 (సాక్ష్యం న్యూస్)** ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలను పరిష్కరించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ కోరారు. ఆదివారం మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ లో మనుల అరుణ ఆధ్వర్యంలో ఇంకేంటి సర్వే నిర్వహించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తామని ప్రకటించిందని అధికారంలోకి వచ్చి వాటిని విస్మరిస్తుందని ఆరోపించారు. ఆరు గ్యారెంటీలు పూర్తిగా అమలు కావడం లేదని చెప్పారు. గ్రామాలలో వార్డులలో మౌలిక సదుపాయాలు లేక ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు అందించాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజలను సమీకరించి భవిష్యత్తులో ప్రజా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం వన్ టౌన్ కార్యదర్శి డా.మల్లు గౌతమ్ రెడ్డి, నాయకులు కౌసల్య, లలిత, అరుణ, రావులమ్మ, లక్ష్మి, నర్సమ్మ, వీరయ్య, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వేణుగోపాల స్వామి ఆలయంలో సుదర్శన నారసింహ హోమం

**కోదాడ మార్చి 16 (సాక్ష్యం)**కోదాడ మండలం, తొగర్రాయి గ్రామంలోని ప్రాచీన రుక్మిణి సత్యభామ గోదాదేవి సమేత శ్రీ సంతాన వేణుగోపాల స్వామి వారి వార్షిక కళ్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా సుదర్శన నారసింహ హోమం, స్వామి వారి మూలమంత్ర హోమాలు, మహా పూర్ణాహుతి జరిగింది. ఆతరువాత గ్రామంలో ప్రవహించే 'అంతరగంగ' వాగులో చక్రస్నానం అత్యంత వైభవంగా నిర్వహించారు. దేవాలయ చైర్మన్ అమరనాయిని వెంకటేశ్వరరావు, ధర్మకర్తలు యాదా రమేష్, శ్రీనివాసరావు, నారాయణరావు, అచ్యుతరామ్, కమిటీ సభ్యులు సింగరయ్య, ఏడుకొండలు, ఉపేందర్, గోపిరెడ్డి, బాబు, వేద పండితులు నల్లాన్ చక్రవర్తుల రామకృష్ణమాచార్య, రాజన్ చార్యులు, దేవాలయ అర్చకులు ముడుంబ విష్ణువర్ధనాచార్య, గ్రామ పురోహితులు రాకేష్ శర్మ, నందుల శాస్త్రి పాల్గొన్నారు.

# నా దినచర్య, అభ్యాసాన్ని మార్చుకున్నా

## భారత మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి




భారత మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి ప్రస్తుతం టీమ్ ఇండియాలో సుపరిచితమైన పేరు. ఛాంపియన్స్ ట్రోఫీ కోసం యశస్వి జైస్వాల్ స్థానంలో చివరి నిమిషంలో అతన్ని జట్టులోకి తీసుకున్నారు. జట్టులోకి వచ్చినందుకు అతను సెలెక్టర్లు , కెప్టెన్ రోహిత్ శర్మ నుండి విమర్శలను కూడా ఎదుర్కొన్నాడు. అయితే, అతను ఆటతీరుతో అందర్నీ ఆకట్టుకున్నాడు. జట్టు టైటిల్ గెలవడంలో ముఖ్యమైన పాత్ర పోషించాడు. 2021 టీ20 ప్రపంచ కప్ నుంచి టీమిండియా ముందుగానే నిష్క్రమించిన తర్వాత తనకు బెదిరింపు కాల్స్ వచ్చాయని అతను వెల్లడించిన షాకింగ్ విషయం ఇప్పుడు వెలుగులోకి వచ్చింది. ఈ సమయంలో అతను తన జీవితంలోని కొన్ని కఠినమైన అనుభవాలను పంచుకున్నాడు. టోర్నమెంట్ నుంచి భారత్ నిష్క్రమించిన తర్వాత, భారతదేశానికి తిరిగి రావద్దని తనను హెచ్చరించారని, చెన్నైలోని తన ఇంట్లో వారిని కూడా బెదిరించినట్లు వరుణ్ వెల్లడించాడు. 'ఇది నాకు చెడ్డ సమయం' అని వరుణ్ ఒక యూట్యూబ్ షోలో ఇచ్చిన ఇంటర్వ్యూలో అన్నారు. ప్రపంచ కప్‌కు ఎంపిక కావడానికి నేను న్యాయం చేయలేకపోతున్నానని భావించి నేను నిరాశకు గురయ్యాను. నేను ఒక్క వికెట్ కూడా తీయలేకపోయానని బాధపడ్డాను. ఆ తర్వాత మూడు సంవత్సరాలు నన్ను ఎంపిక చేయలేదు. కాబట్టి, నా అరంగేట్రం కంటే జట్టులోకి తిరిగి వచ్చే మార్గం చాలా కష్టమని నేను భావిస్తున్నాను. 2021 %%20 ప్రపంచ కప్ తర్వాత జట్టు నుండి తొలగించిన తర్వాత తన అంతర్జాతీయ క్రికెట్ కెరీర్ ముగిసిపోవచ్చని వరుణ్ భావించినట్లు తెలిపాడు. రెండవ అవకాశం లభిస్తుందనే హామీ లేకుండా తాను ఎలా మార్పును ఎదుర్కోవలసి వచ్చిందో.. కష్టపడి పనిచేయాల్సి వచ్చిందో వివరించాడు. '2021 సంవత్సరం తర్వాత నేను నా గురించి చాలా విషయాలు మార్చుకోవాల్సి వచ్చింది. నా దినచర్య, అభ్యాసాన్ని మార్చుకోవలసి వచ్చింది. గతంలో నేను ఒక సెషన్‌లో 50 బంతులు ప్రాక్టీస్ చేసేవాడిని, తర్వాత దాన్ని రెట్టింపు చేశాను. సెలెక్టర్లు నన్ను తిరిగి పిలుస్తారో లేదో తెలియకపోవడం కష్టంగా ఉంది. మూడవ సంవత్సరం తర్వాత, అంతా అయిపోయిందని నాకు అనిపించింది. మేము ఐపీఎల్ గెలిచాము, ఆపై నాకు కాల్ వచ్చింది. దీనితో నేను చాలా సంతోషించాను అని తెలిపాడు.

# రోహిత్ శర్మకు ప్రమోషన్..!





**టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మకు భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) ప్రమోషన్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో భారత జట్టును విజేతగా నిలబెట్టడంతో ఇంకొన్నాళ్లు రోహిత్ శర్మనే కెప్టెన్‌గా కొనసాగించాలని నిర్ణయించినట్లు సమాచారం. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 విజయానంతరం రోహిత్ శర్మ అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలుకుతాడని జోరుగా ప్రచారం జరిగింది. కానీ ఈ ఊహాగానాలకు రోహిత్ శర్మ చెక్ పెట్టాడు. తాను వన్డే ఫార్మాట్‌కు వీడ్కోలు పలకడం లేదని, వదంతులు వ్యాప్తి చేయవద్దని కోరాడు. కానీ ఎప్పటి వరకు జట్టులో కొనసాగుతాననే విషయాన్ని మాత్రం వెల్లడించలేదు.**

2027 వన్డే ప్రపంచకప్ ఆడి రిటైర్మెంట్ తీసుకోవాలనే యోచనలో రోహిత్ శర్మ ఉన్నట్లు వార్తలు వచ్చాయి.మరోవైపు గతేడాది ఆస్ట్రేలియాతో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో దారుణంగా విఫలమైన రోహిత్ శర్మ.. ఆఖరి టెస్ట్ తుది జట్టు నుంచి స్వయంగా తప్పుకున్నాడు. దాంతో రోహిత్ టెస్ట్ కెరీర్ ముగిసిందని, ఇంగ్లండ్ పర్యటనకు అతను దూరంగా ఉంటాడని కూడా ప్రచారం జరిగింది. జస్‌ప్రీత్ బుమ్రానే టీమిండియా టెస్ట్ టీమ్ నడిపిస్తాడని అంతా భావించారు. కానీ ఛాంపియన్స్ ట్రోఫీ విజయం నేపథ్యంలో రోహిత్ శర్మనే కెప్టెన్‌గా కొనసాగించాలని బీసీసీఐ భావిస్తున్నట్లు ఓ జాతీయ మీడియా పేర్కొంది. బుమ్రా ఫిట్‌నెస్ సమస్యలతో బాధపడుతుండటం కూడా ఇందుకు కారణంగా తెలుస్తోంది. అంతేకాకుండా ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో రోహిత్ శర్మ మెరుగ్గా రాణించాడు. దాంతో ఇంకొన్నాళ్లు రోహిత్ శర్మనే టెస్ట్ కెప్టెన్‌గా కొనసాగించాలని సెలెక్టర్లు నిర్ణయించారట. మరోవైపు 2027 వరకు ఫిట్‌గా ఉండేందుకు రోహిత్ శర్మ ఒక ప్రణాళిక సిద్ధం చేసుకున్నట్లు కూడా వార్తలు వచ్చాయి. టీమిండియా అసిస్టెంట్ కోచ్ అభిషేక్ నాయర్ సాయంతో రోహిత్.. ఫిట్‌నెస్, బ్యాటింగ్‌పై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టాడట. 'రోహిత్ ప్రణాళికలో నాయర్ పాత్ర చాలా కీలకం. అతనికి తెలివైన కోచ్‌గా మంచి పేరు ఉంది. అభిషేక్ నాయర్‌కు లెటెస్ట్ బ్యాటింగ్ టెక్నిక్, స్టైల్ బాగా తెలుసు. కేఎల్ రాహుల్ సహా భారత జట్టులో చాలా మంది ఆటగాళ్లు అతని సహకారం తీసుకున్నారు.'అని రోహిత్ సన్నిహిత వర్గాలు తెలిపాయి.టీ20 ప్రపంచకప్ 2024 విజయానంతరం రోహిత్ శర్మ పొట్టి ఫార్మాట్‌కు వీడ్కోలు పలికిన విషయం తెలిసిందే.

# ఇంగ్లండ్ బ్యాడ్మింటన్ టోర్నీలో భారత షట్లర్లు దారుణంగా విఫలం

## క్వార్టర్స్‌లోనే ఇంటి ముఖం పట్టిన లక్ష్య సేన్

భారత బ్యాడ్మింటన్ ఆటగాళ్ల వైఫల్యం కొనసాగుతోంది. ప్రతిష్టాత్మక ఆల్ ఇంగ్లండ్ బ్యాడ్మింటన్ టోర్నీలో భారత షట్లర్లు దారుణంగా విఫలమయ్యారు. మరోసారి టైటిల్ లేకుండానే ముగించారు. ప్రిక్వార్టర్స్‌లో వరల్డ్ నెంబర్ 2ను ఓడించి ఆశలు రేకెత్తించిన లక్ష్యసేన్.. క్వార్టర్స్‌లోనే ఇంటి ముఖం పట్టాడు. ఏకపక్షంగా సాగిన పురుషుల సింగిల్స్ క్వార్టర్స్‌లో వరల్డ్ నెంబర్ 15 ర్యాంకర్ అయిన లక్ష్యసేన్ 10-21, 16-21 తేడాతో వరల్డ్ నెంబర్ 6.. లి షి ఫెంగ్(చైనా) చేతిలో ఓడిపోయాడు. ఫెంగ్‌పై గెలుపోటముల్లో 7-3తో మెరుగైన రికార్డ్ కలిగిన లక్ష్య సేన్ ఈ సారి అనవసర తప్పిదాలతో మూల్యం చెల్లించుకున్నాడు. కేవలం 17 నిమిషాల్లో తొలి గేమ్ విజయం సాధించిన ఫెంగ్.. రెండో గేమ్‌లోనూ జోరు కొనసాగించాడు. లక్ష్య పుంజుకున్నప్పటికీ చైనా ప్లేయర్ ఏ అవకాశం ఇవ్వలేదు. 37 షాట్‌ల సుదీర్ఘ ర్యాలీని గెలిచి లక్ష్య ఒక దశలో 10-8తో లీడింగ్‌లో నిలిచాడు. అయితే 14-14తో లక్ష్యసేన్‌ను సమం చేసిన చైనా ప్లేయర్ అదే జోరు కొనసాగించి మ్యాచ్‌ను త్వరగా ముగించాడు.గతేడాది మహిళల డబుల్స్‌లో సెమీఫైనల్ చేరి సంచలనం సృష్టించిన పుల్లెల గాయత్రి, ట్రీసా జాలీ జోడీ.. ఈ సారి క్వార్టర్స్‌లోనే వెనుదిరిగింది. గాయత్రి, ట్రీసా జోడీ 14-21, 10-21 తేడాతో రెండో సీడ్ షెంగ్సూ, టాన్ నింగ్(చైనా) చేతిలో ఓటమిపాలైంది. చైనా షట్లర్ల జోరు ముందు భారత జోడీ తేలిపోయింది. వరుస గేమ్‌ల్లో గెలిచిన చైనా జోడీ సెమీస్‌కు దూసుకెళ్లింది. ఈ టోర్నీలో వెటరన్ షట్లర్ పీవీ సింధు తొలి రౌండ్‌లోనే వెనుదిరిగింది. 16వ ర్యాంకర్ అయిన సింధు 21-19, 13-21, 13-21తో కిమ్ గ వున్ (కొరియా) చేతిలో ఓటమిపాలైంది.



# బీసీసీఐ రూల్ పై కోహ్లీ అసంతృప్తి..




**ఆస్ట్రేలియా పర్యటన తర్వాత బీసీసీఐ తీసుకొచ్చిన పది పాయింట్ల ఫార్మాలాపై భారత స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ అసంతృప్తి వ్యక్తం చేశాడు. ఆటగాళ్ల నుంచి ఫ్యామిలీ మెంబర్లను దూరం చేయడం సరి కాదని వ్యాఖ్యానించాడు. ఆసీస్ టూర్ లో భారత ఘోర ప్రదర్శన తర్వాత బీసీసీఐ చాలా మార్పులు చేసింది. డొమెస్టిక్ క్రికెట్ ఆడటం, అందరూ కలిసి ఒకే బస్సులో ప్రయాణించడం, వ్యక్తిగత భద్రతా సిబ్బందిని తొలగించడం, లగేజీలో కోతతోపాటు ఆటగాళ్లు తమ వెంట ఫ్యామిలీ మెంబర్లను తీసుకెళ్లే విషయంపై కూడా కఠిన నిబంధనలు విధించింది. 45 రోజులలోపు జరిగే పర్యటనలకు ఫ్యామిలీ మెంబర్లను అనుమతించరు. అదే ఒక పర్యటన 45 రోజుల కంటే ఎక్కువగా జరిగితే కేవలం రెండు వారాలపాటు మాత్రమే తమతో ఫ్యామిలీ మెంబర్లు ఉండేలా ఆటగాళ్లకు వెసులుబాటు కల్పించారు.**

రాయల్ చాలెంజర్స్ బెంగళూరు తాజాగా ఏర్పాటు చేసిన సమావేశంలో కోహ్లీ దీనిపై మాట్లాడాడు. ఆటగాళ్లతోపాటు ఫ్యామిలీ మెంబర్ల ఉంటే, ఆటలోని ఒత్తిడిని అధిగమించవచ్చని పేర్కొన్నాడు. తన ఫ్యామిలీ మెంబర్స్ తనతోపాటు ఉండేదుంకు ప్రాధాన్యం ఇస్తానని కోహ్లీ తెలిపాడు. ఆటగాళ్లకు క్లిష్టమైన పరిస్థితులు ఎదురైనప్పుడు, ఓదార్పు నివ్వడానికి, తిరిగి గాడిన పడేందుకు ఫ్యామిలీ సభ్యులు అందుబాటులో ఉంటే బాగుంటుందని వ్యాఖ్యానించాడు. తను మాత్రం ఎక్కడికి వెళ్లినా, ఫ్యామిలీ మెంబర్లతో వెళ్లేందుకే ప్రాధన్యత ఇస్తానని వ్యాఖ్యానించాడు. ఆటగాళ్లతో ఫ్యామిలీ మెంబర్స్ ఉండటం వల్ల బ్యాలెన్స్, మెంటల్ స్టెబిలిటీ ఉంటుందని వ్యాఖ్యానించాడు. ఆసీస్ టూర్ లో కోహ్లీ ఘోరంగా విఫలమయ్యాడు. పదే పదే ఔట్ సైడ్ ఆఫ్ బంతులకు ఔటయ్యి, విమర్శల పాలయ్యాడు. అయితే ఇటీవల ముగిసిన ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీలో అంచనాలకు అనుగుణంగా రాణించాడు. చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్ పై అజేయ సెంచరీ, సెమీస్ లో ఆస్ట్రేలియాపై 84 పరుగులతో కీలక ఇన్నింగ్స్ ఆడాడు. మొత్తం మీద టోర్నీలో భారత్ తరపున రెండో అత్యధిక పరుగులు నమోదు చేసిన ప్లేయర్ గా కోహ్లీ నిలిచాడు. ఐపీఎల్ 18వ సీజన్ కు విరాట్ సిద్ధమవుతున్నాడు. తను ప్రాతినిథ్యం వహిస్తున్న ఆర్సీబీకి తొలి టైటిల్ అందించేందుకు ప్రయత్నిస్తున్నాడు. ఈ సీజన్ లో సరికొత్తగా ఆర్సీబీ బరిలోకి దిగుతోంది. రజత్ పాటిదార్ నాయకత్వంలో మెగాటోర్నీలో అడుగుపెట్టనుంది. ఈనెల 22న ఐపీఎల్ ప్రారంభమవుతుండగా, అదే రోజు కోల్ కతాలోని ఈడెన్ గార్డెన్స్ మైదానంలో జరిగే మ్యాచ్ లో డిఫెండింగ్ చాంపియన్స్ కోల్ కతా నైట్ రైడర్స్ తో ఆర్సీబీ తల పడనుంది. ఇక ఈ టోర్నీలో గత 17 ఏళ్ల నుంచి ఆడుతున్న ఆర్సీబీ మూడుసార్లు ఫైనల్ కు చేరినా, రన్నరప్ తోనే సరిపెట్టుకుంది. ఈసారైనా కప్పు సాధించాలని ఆ జట్టు అభిమానులు కోరుకుంటున్నారు. ఇక ఐపీఎల్లో అత్యధిక పరుగులు చేసిన ప్లేయర్ గా కోహ్లీ నిలిచాడు. 252 మ్యాచ్ ల్లో 8004 పరుగులు చేశాడు. 131.97 స్ట్రైక్ రేట్ తో తను ఈ పరుగులు సాధించాడు. ఇందులో ఎనిమిది సెంచరీలు, 55 ఫిఫ్టీలు ఉన్నాయి.

# భారీ రికార్డ్‌పై కన్నేసిన విరాట్

2025 ఐపీఎల్ మరో 6 రోజుల్లో ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో అన్ని జట్లు ప్రాక్టీస్ సెషన్ మొదలు పెట్టేశాయి. ఆటగాళ్లు నెట్స్‌లో తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఇంట్రా స్క్వాడ్ మ్యాచ్‌లు కూడా ఆడేస్తున్నారు. ఇక స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ సైతం రీసెంట్‌గా రాయల్ ఛాలెంజర్స్ బెంగళురు క్యాంప్‌లో చేరాడు. అయితే ఈ ఎడిషన్‌లో విరాట్‌ను ఓ భారీ రికార్డు ఊరిస్తోంది. మరి అదేంటంటే?విరాట్ ఇప్పటివరకు టీ20 (అంతర్జాతీయ, ఐపీఎల్ )ల్లో 399 మ్యాచ్‌ల్లో 9 శతకాలు బాదాడు. ఇంకొక్క సెంచరీ చేస్తే, పొట్టి ఫార్మాట్లో 10 సెంచరీలు బాదిన తొలి బ్యాటర్‌గా నిలుస్తాడు. ప్రస్తుతానికి ఈ టీ20ల్లో అత్యధిక సెంచరీలు నమోదు చేసిన బ్యాటర్ విరాట్ కోహ్లీనే. విరాట్ తర్వాత రోహిత్ శర్మ (8) రెండో ప్లేస్‌లో కొనసాగుతున్నాడు. ఇక ఈ జాబితాలో ఓవరాల్‌గా 22 సెంచరీలతో వెస్టిండీస్ దిగ్గజం క్రిస్ గేల్ టాప్‌లో ఉన్నాడు. అతడు 436 మ్యాచ్ (ఇంటర్నేషనల్, లీగ్ క్రికెట్)ల్లో 22 శతకాలు బాదాడు.విరాట్ విషయానికొస్తే, ఇప్పటివరకు ఐపీఎల్‌లో 252 మ్యాచ్‌లు ఆడాడు. 8004 పరుగులతో అత్యధిక పరుగులు బాదిన బ్యాటర్‌గా టాప్‌లో కొనసాగుతున్నాడు. అందులో 55 హాఫ్ సెంచరీలు, 8 సెంచరీలు ఉన్నాయి. అలాగే ఐపీఎల్ హిస్టరీలో ఒకే సీజన్‌లో అత్యధిక పరుగులు బాదిన రికార్డు కూడా తన పేరిటే ఉంది. 2016 సీజన్‌లో విరాట్ 976 పరుగులు చేశాడు. ఇక గతేడాది 741 రన్స్ చేశాడు. ఈ రెండు సీజన్లలో ఆరెంజ్ క్యాప్ దక్కించుకున్నాడు.



# సమంత సొంత ప్రొడక్షన్ కంపెనీ 'త్రలాలా మూవింగ్ పిక్చర్స్' బ్యానర్ మీద నిర్మిస్తున్న ప్రొడక్షన్ నెం. 1 'శుభం' విడుదలకు సిద్ధం

ప్రముఖ నటి సమంత ప్రస్తుతం నిర్మాణ రంగంలోకి అడుగు పెట్టిన సంగతి తెలిసిందే. సమంత సొంత నిర్మాణ సంస్థ 'త్రలాలా మూవింగ్ పిక్చర్స్' ఆధ్వర్యంలో తొలి ప్రాజెక్ట్ 'శుభం' చిత్రీకరణ విజయవంతంగా పూర్తయింది. ఇక త్వరలోనే ఈ చిత్రం థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. కామెడీ ఎంటర్టైన్మెంట్‌తో పాటు థ్రిల్లింగ్ ఎక్స్‌పీరియెన్స్ ఇచ్చేలా ఈ చిత్రం ఉండనుందని సమాచారం.

వసంత్ మరిగంటి రాసిన ఈ కథను సినిమా బండి ఫేమ్ ప్రవీణ్ కండ్రేగుల తెరకెక్కిస్తున్నారు. హర్షిత్ మల్గిరెడ్డి, శ్రియ కొంథం, చరణ్ పెరి, షాలిని కొండేపూడి, గవిరెడ్డి శ్రీనివాస్, శ్రావణి వంటి వారిని సినిమా బండి చిత్రంతో ప్రవీణ్ కండ్రేగుల పరిశ్రమకు పరిచయం చేసిన సంగతి తెలిసిందే.

త్రాలాల బ్యానర్ మీద ఈ సినిమాను మొదటి ప్రాజెక్ట్‌గా ఎందుకు ఎంచుకున్నామో త్వరలోనే అందరికీ తెలుస్తుందని సమంత అన్నారు. ఈ చిత్రంలో సి.మల్గిరెడ్డి, శ్రియ కొంతం, చరణ్ పెరి, షాలిని కొండేపూడి, గవిరెడ్డి శ్రీనివాస్,శ్రావణి వంటి వారు ముఖ్య పాత్రల్ని పోషించారు.


శుభం చిత్రానికి సినిమాటోగ్రాఫర్‌గా మృదుల్ సుజిత్ సేన్, ప్రొడక్షన్ డిజైనర్‌గా రామ్ చరణ్ తేజ్, ఎడిటర్‌గా ధర్మేంద్ర కాకర్లాడ్ వంటి వారు పని చేస్తున్నారు. ఈ మూవీకి సంబంధించిన మరిన్ని అప్డేట్లు త్వరలోనే రానున్నాయి.

సాంకేతిక సిబ్బంది:
బ్యానర్ : ట్రలాలా మూవింగ్ పిక్చర్స్
రచయిత : వసంత్ మరిగంటి
దర్శకుడు : ప్రవీణ్ కాండ్రేగుల
కెమెరామెన్ : మృదుల్ సుజిత్ సేన్
ఎడిటర్ : ధర్మేంద్ర కాకర్ల
ప్రొడక్షన్ డిజైన్ : రామ్ చరణ్ తేజ్
ప్రొడక్షన్ టీం : రాకేష్ గడ్డం, ఆర్యన్ దగ్గుపాటి

# రాబిన్‌హుడ్ సినిమా అద్భుతంగా వచ్చింది. మార్చి 28న తప్పకుండా సినిమా చూడండి. చాలా ఎంజాయ్ చేస్తారు: భీమవరం SRKR ఇంజనీరింగ్ కాలేజ్ గ్రాండ్ ఈవెంట్ లో హీరో నితిన్

హీరో నితిన్ హైలీ యాంటిసిపేటెడ్ హీస్ట్ కామెడీ ఎంటర్ టైనర్ రాబిన్‌హుడ్. శ్రీలీల కథానాయికగా నటించింది. వెంకీ కుడుముల దర్శకత్వం వహించిన ఈ సినిమాని మైత్రి మూవీ మేకర్స్ హై నిర్మిస్తోంది. ఈ చిత్రంలో నట కిరీటి రాజేంద్రప్రసాద్ కీలక పాత్ర పోషించారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. జివి ప్రకాష్ కుమార్ సంగీతం అందించిన పాటలు చార్ట్ బస్టర్ హిట్ అయ్యాయి. ఈ సినిమా మార్చి 28న థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ భీమవరంలోని SRKR ఇంజనీరింగ్ కాలేజ్ లో గ్రాండ్ ఈవెంట్ నిర్వహించారు.

గ్రాండ్ గా జరిగిన ఈవెంట్ లో హీరో నితిన్ మాట్లాడుతూ..హాయ్ SRKR. మార్చి 28న అందరికీ హాలీడే ఇవ్వాలని కాలేజ్ ప్రిన్సిపాల్ గారిని కోరుతున్నాను(నవ్వుతూ). లేదంటే అందరూ మాస్ బంక్ కొట్టండి. మీ ఎనర్జీ చూస్తుంటే చాలా ఆనందంగా వుంది. ఇది మా రవి గారు చదువుకున్న కాలేజ్. ఇక్కడికి రావడం చాలా హ్యాపీగా వుంది. అందరూ రాబిన్ వుడ్ సినిమా చూడండి. మిమ్మల్ని డిస్సాపాయింట్ చేయదు. అందరికీ ఆల్ ది బెస్ట్'అన్నారు



హీరోయిన్ శ్రీలీల మాట్లాడుతూ.. మార్చి 28న సినిమా చూడండి. చాలా ఎంజాయ్ చేస్తారు. చదువుకునే సమయంలో మంచి బ్రేక్ కోసం చూసే సినిమా ఇది. అందరికీ థాంక్ యూ'అన్నారు

డైరెక్టర్ వెంకీ కుడుముల మాట్లాడుతూ.. మా సినిమా నుంచి వేర్ ఎవర్ యు గో, వన్ మోర్ టైం, అది దా సర్ ప్రైజ్ మూడు పాటలు రిలీజ్ అయ్యాయి. ఈ మూడు పాటల్లానే ప్రతి కాలేజ్ లో మూడు రకాల స్టూడెంట్స్ వుంటారు. ఒకళ్ళు బాగా చదివి క్యాంపస్ ప్లేస్ మెంట్స్ లో వేర్ ఎవర్ యు గో ఐ ఫాలో అన్నట్లుగా జాబ్స్ కొట్టేశారు. రెండో క్యాటగిరీ వన్ మోర్ టైం అంటూ బ్యాక్ లాగ్స్ రాస్తుంటారు. రవి గారు లాగా మూడో క్యాటగిరీ. ఆయన ఇంజనీరింగ్ చదివి ఇండియాస్ బిగ్గెస్ట్ ప్రొడ్యూసర్ అయ్యారు. ఏది చేసిన హార్ట్ ఫుల్ గా చేయండి. డెఫినెట్ గా సక్సెస్ అవుతారు. రాబిన్ వుడ్ కూడా హార్ట్ ఫుల్ గా చేశాం. సినిమా చూసి మమ్మల్ని బ్లెస్ చేయండి. థాంక్ యు'అన్నారు.

ప్రొడ్యూసర్ వై రవి శంకర్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. నేను ఈ కాలేజ్ ప్రోడక్ట్ ని అని చెప్పులోవడం చాలా ఆనందంగా వుంటుంది. నా క్లాస్ మేట్స్, టీచర్స్ అందరికీ థాంక్ యూ. రాబిన్ వుడ్ సినిమా అద్భుతంగా వచ్చింది. మార్చి 28న సినిమాకి వెళ్ళండి. చాలా ఎంజాయ్ చేశారు. ఈ సినిమా పెద్ద బ్లాక్ బస్టర్ అవుతుందనే నమ్మకం వుంది. నితిన్ గారికి, శ్రీలీల గారికి, డైరెక్టర్ వెంకీకి థాంక్ యూ'అన్నారు.

# 'పెళ్లి కాని ప్రసాద్' ఫ్యామిలీ అంతా కలసి ఎంజాయ్ చేసే ఫన్ బ్లాస్ట్ లాంటి సినిమా. తప్పకుండా అందరినీ అలరిస్తుంది: ప్రెస్ మీట్ లో హీరో సప్తగిరి

సప్తగిరి హోల్సమ్ ఎంటర్ టైనర్ 'పెళ్లి కాని ప్రసాద్'. అభిలాష్ రెడ్డి గోపిడి దర్శకత్వం వహించిన ఈ చిత్రం హ్యూమర్, సోషల్ కామెంటరీ బ్లెండ్ తో పర్ఫెక్ట్ ఎంటర్ టైనర్ గా ఉండబోతోంది. థామ మీడియా ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌పై విజన్ గ్రూప్ కె.వై. బాబు, భాను ప్రకాష్ గౌడ్, సుక్కా వెంకటేశ్వర్ గౌడ్, వైభవ్ రెడ్డి ముత్యాల కలిసి నిర్మించారు. చాగంటి సినిమాటిక్ వరల్డ్ సమర్పిస్తోంది. దిల్ రాజు నేతృత్వంలోని ప్రముఖ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ (SVC) ఈ చిత్రాన్ని రిలీజ్ చేస్తోంది. ఇప్పటికే విడుదలైన టీజర్ ట్రైలర్ సినిమాపై మంచి బజ్ క్రియేట్ చేశాయి. ఈ సినిమా మార్చి 21న థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రెస్ మీట్ నిర్వహించారు.

ప్రెస్ మీట్ లో హీరో సప్తగిరి మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. 'పెళ్లికాని ప్రసాద్' సినిమా కోసం మాకు మేము ఒక ఎగ్జామ్ రాసుకున్నాం. నా మనస్సాక్షిగా 100% మంచి మార్కులు వేసుకున్నాను. ఈ సినిమాకి ఆడియన్స్ దగ్గర కూడా మంచి మార్కులు పడతాయని ఆశిస్తున్నాను. సినిమా చాలా బావొచ్చింది. మార్చి 21న మీరంతా సినిమా చూసి జెన్యూన్ గా రివ్యూ ఇస్తారని కోరుకుంటున్నాను. హీరోయిన్ గా నటించిన ప్రియాంక శర్మ గారికి థాంక్యూ. అన్నపూర్ణమ్మ గారు ప్రమోదిని గారు మిగతా నటులంతా ఈ సినిమాలో చేసే హడావిడి తప్పకుండా మీకు కడుపుబ్బా నవ్విస్తుంది. ఇందులో నా క్యారెక్టర్ మురళి గౌడ్ క్యారెక్టర్స్ లో ఒక సిన్సియారిటీ కనిపిస్తుంది. ఈ సినిమా మంచి ఫన్ బ్లాస్ట్ గా ఉంటుంది. నిర్మాతలు ఎక్కడ కూడా రాజీపడకుండా సినిమాని చాలా గ్రాండ్ గా నిర్మించారు. డైరెక్టర్ అభిలాష్ రెడ్డి ఆడియన్స్ అందరు కూడా గొప్పగా మాట్లాడే సినిమా తీశారు. మా సినిమా టీజర్ లాంచ్ చేసిన ప్రభాస్ అన్నకి థాంక్యూ సో మచ్. మా ట్రైలర్ ని విక్టరీ వెంకటేష్ గారి లాంచ్ చేశారు. ఒరిజినల్ పెళ్ళికాని ప్రసాదు వెంకటేష్ గారు కాబట్టి ఆయన నన్ను ఆశీర్వదించి సినిమా గొప్ప విజయం సాధించాలని కోరుకున్నారు. ఆయనకి ధన్యవాదాలు. ఎస్విసి లాంటి గొప్ప బ్యానర్ లో ఈ సినిమా రిలీజ్ కావడం మా అదృష్టం. మంచి కంటెంట్ ఉంటేనే వాళ్లు రిలీజ్ చేస్తారు. దిల్ రాజు గారి కి శిరీష్ గారికి థాంక్యూ వెరీ మచ్. వారి దగ్గరే ఒక అసిస్టెంట్ డైరెక్టర్ గా యాక్టర్ గా ఎదిగాను. ఇంత లాంగ్ టైం తర్వాత వారి బ్యానర్లో సినిమా రిలీజ్ కావడం చాలా ఆనందంగా,ఎమోషనల్ గా ఉంది. నన్ను సపోర్ట్ చేసిన వారి బ్యానర్ కి, మారుతి గారికి, కి అనిల్ అన్నకి, అందరికీ మంచి పేరు తీసుకొచ్చే సినిమా చేశాను. ఈ సినిమా వెంట నిలబడ్డ అందరికీ థాంక్యూ సో మచ్. తప్పకుండా ఈ సినిమా ఆడియన్స్ అందరిని మెప్పిస్తుందని నమ్ముతున్నాను'అన్నారు.

డైరెక్టర్ అభిలాష్ రెడ్డి మాట్లాడుతూ..... మీడియా అందరికీ చాలా ధన్యవాదాలు. ఈ సినిమాకి పనిచేసిన టెక్నీషియన్స్, ఆర్టిస్టులు అందరికీ థాంక్యు. మా ప్రొడ్యూసర్ గారు లేకపోతే ఈ సినిమా లేదు. ఆయనకి చాలా థాంక్యూ. అందరూ మార్చ్ 21 థియేటర్స్ కి వచ్చి సినిమా చూడాలని కోరుకుంటున్నాను'అన్నారు.

ప్రొడ్యూసర్ కేవై బాబు మాట్లాడుతూ... ఈ సినిమా కథ, కామెడీ చాలా బాగుంటుంది. ఫ్యామిలీ ఓరియెంటెడ్ మూవీ. మా టీజర్ రిలీజ్ చేసిన ప్రభాస్ గారికి, ట్రైలర్ రిలీజ్ చేసిన వెంకటేష్ గారికి, దిల్ రాజు శిరీష్



గారికి, మారుతి గారికి సపోర్ట్ చేసిన అందరికీ థాంక్యు. మార్చి 21న సినిమా రిలీజ్ అవుతుంది. అందరూ తప్పకుండా వచ్చి చూడాలి'అని కోరారు

హీరోయిన్ ప్రియాంక శర్మ మాట్లాడుతూ.. ట్రైలర్ చూసిన తర్వాత ఈ సినిమా ఎలా ఉండబోతుందో ఆడియన్స్ కి ఒక ఐడియా వచ్చే ఉంటుంది. ఈ సినిమాని మేము నవ్వి నవ్వి షూట్ చేశాం. ఇది చాలా ఫన్ ఎక్స్పిరియన్స్. హీరో గారికి ,ప్రొడ్యూసర్, డైరెక్టర్ గారికి థాంక్యూ. మార్చి 21న సినిమా రిలీజ్ అవుతుంది. అందరూ వచ్చి థియేటర్స్ కి వచ్చి మూవీ చూడండి. చాలా ఎంజాయ్ చేస్తారు'అన్నారు

యాక్టర్ అన్నపూర్ణమ్మ మాట్లాడుతూ.. అందరికీ హృదయపూర్వక నమస్కారాలు. ఈ సినిమా చాలా సరదాగా ఉంటుంది. కడుపుబ్బా నవ్వేలా ఉంటుంది. మార్చి 21న మేమంతా వస్తున్నాం. సినిమా ఎలా ఉందో మీరు చూసి చెప్పాలి. డైరెక్టర్ గారు చిన్న కుర్రాడైనాచాలా అద్భుతంగా సినిమా తీశారు. సినిమా చూస్తున్నప్పుడు మీకే అర్థమవుతుంది. సినిమా చాలా హ్యూమరస్ గా ఉంది. ఫ్యామిలీతో కలిసి చూడదగ్గ సినిమా ఇది'అన్నారు.

యాక్టర్ ప్రమోదిని మాట్లాడుతూ... అందరికి నమస్కారం. ఈ సినిమా మార్చి 21న వస్తున్నాం అందర్నీ చాలా నవ్విస్తున్నాం నాకు ఇంట్లో ఈ సినిమా చాలా మంచి మైలేజ్ ఇస్తుందని నమ్ముతున్నాను. ఈ సినిమాలో కామెడీ రోల్ ఈ క్యారెక్టర్ ఇచ్చిన డైరెక్టర్ అభిలాష్ రెడ్డికి థాంక్యూ అన్నపూర్ణమ్మ గారితో కలిసి చేస్తున్న ఫస్ట్ సినిమా ఇది చాలా ఎంజాయ్ చేస్తూ చేసాం సప్తగిరి గారితో వర్క్ చేయడం చాలా హ్యాపీగా ఉంది తప్పకుండా ఈ సినిమా మీ అందరినీ అలరిస్తుంది.'అన్నారు.

# చియాన్ విక్రమ్, ఎస్.యు. అరుణ్ కుమార్, హెచ్.ఆర్. పిక్చర్స్, రియా శిబు, వీర ధీర సూర టీజర్ రిలీజ్, మార్చి 27న ఎన్.వి.ఆర్ సినిమా ద్వారా థియేట్రికల్ రిలీజ్

చియాన్ విక్రమ్, సేతుపతి, చిత్తా సినిమాలతో పాపులరైన దర్శకుడు ఎస్.యు. అరుణ్ కుమార్ తో కలిసి హెచ్.ఆర్. పిక్చర్స్, రియా శిబు నిర్మించిన వీర ధీర సూర అనే రెండు భాగాల యాక్షన్, ఫ్యామిలీ డ్రామా కోసం చేతులు కలిపారు. ఇంట్రస్టింగ్ గా ఈ చిత్రం యొక్క రెండవ భాగం మొదట మార్చి 27న విడుదల కానుంది. ఎన్.వి.ఆర్ సినిమా తెలుగు రైట్స్ ని సొంతం చేసుకోగా, నైజాం రిలీజ్ మైత్రి మూవీ డిస్ట్రిబ్యూటర్స్ ద్వారా జరుగుతుంది. విక్రమ్ తన భార్య (దుషార విజయన్) కుమార్తెతో హార్ట్ ఫుల్ మూమెంట్స్ పంచుకునే ఫ్యామిలీగా ప్రజెంట్ చేస్తూ టీజర్ బిగెన్ అవుతుంది. ఒక క్రైమ్ లోకల్ ఫెస్టివల్ కు అంతరాయం కలిగించినప్పుడు ప్రశాంతత చెదిరిపోతుంది. విక్రమ్ ను ప్రతీకారం తీర్చుకునేలా చేస్తుంది. ఈ టీజర్ విక్రమ్ గతాన్ని కూడా పరిచయం చేస్తుంది. ఇందులో SJ సూర్యను మానిప్యులేటివ్ పోలీస్ పాత్రలో, సూరజ్ వెంజరమూడును టెర్రిఫిక్ గ్యాంగ్‌స్టర్‌గా ప్రజెంట్ చేశారు విక్రమ్ అద్భుతమైన నటనతో ఆకట్టుకున్నారు. ఫ్యామిలీ మ్యాన్ గా, రివెంజ్ తీర్చుకునే ఇంటెన్స్ పర్సన్ గా రెండు కోణాల్లో ఆదరగొట్టారు. SJ సూర్య, సూరజ్ వెంజరమూడు పెర్ఫార్మెన్స్ కట్టుకున్నాయి.
S.U. అరుణ్ కుమార్ టీజర్‌ను అద్భుతంగా కట్ చేశారు, థ్రిల్లింగ్ యాక్షన్, ఇంటెన్స్ డ్రామా బ్లెండ్ చేశారు. తేని ఈశ్వర్ ISC సినిమాటోగ్రఫీ ప్రత్యేకంగా నిలుస్తుంది, ప్రతి ఫ్రేమ్ ఎక్సయిటింగ్ గా వుంది. G.V. ప్రకాష్ కుమార్ మ్యూజిక్ విజువల్స్ ని మరింత ఎలివేట్ చేసింది.

టీజర్ నిస్సందేహంగా 'వీర ధీర సూర' కోసం భారీ అంచనాలను రేకెత్తించింది.



# మార్చి 27న 'L2 ఎంపురాన్' విడుదల

కంప్లీట్ యాక్టర్ మోహన్ లాల్ హీరోగా పృథ్వీరాజ్ సుకుమార్ తెరకెక్కించిన లూసిఫర్‌కు సీక్వెల్‌గా 'L2 ఎంపురాన్'ను రూపొందించిన సంగతి తెలిసిందే. ఈ చిత్రాన్ని మార్చి 27న రిలీజ్ చేయబోతోన్నారు. మురళి గోపి అందించిన ఈ కథను లైకా ప్రొడక్షన్స్, ఆశీర్వాద్ సినిమాస్, శ్రీ గోకులం మూవీస్ బ్యానర్లపై సుబాస్కరన్,



ఆంటోనీ పెరుంబవూర్, గోకులం గోపాలన్ నిర్మించారు.
మోహన్ లాల్ ఖురేషి-అబ్రామ్ అలియా స్టీఫెన్ నెడుంపల్లిగా తెరపైకి రాబోతోన్నారు. ఈ చిత్రంలో పృథ్వీరాజ్ సుకుమారన్, టోవినో థామస్, గేమ్ ఆఫ్ థ్రోన్స్ ఫేమ్ జెరోమ్ ఫ్లిన్, అభిమన్యు సింగ్, ఆండ్రియా తివాదర్, సూరజ్ వెంజరమూడు, ఇంద్రజిత్ సుకుమారన్, మంజు వారియర్, సానియా అయ్యప్పన్, సాయికుమార్, బైజు సంతోష్, ఫాజిల్, సచిన్ ఖేదేకర్, నైలా ఉష, గిజు జాన్, నందు, శివాజీ గురువాయూర్, ఎస్ మణికుట్టన్, మణికుట్టన్, మణికుట్టన్ ఉన్నారు. ఓ'నెల్, ఎరిక్ ఎబౌనీ, మిఖాయిల్ నోవికోవ్, కార్తికేయ దేవ్ వంటి వారు ముఖ్య పాత్రలను పోషించారు. అక్టోబర్ 5, 2023న ఫరీదాబాద్‌లో ఈ మూవీ షూటింగ్ గ్రాండ్‌గా ప్రారంభమైంది. ఆ తర్వాత సిమ్లా, లేహ్, యునైటెడ్ కింగ్‌డమ్, యునైటెడ్ స్టేట్స్, చెన్నై, గుజరాత్, హైదరాబాద్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ముంబై, కేరళతో సహా పలు ప్రదేశాలలో షూటింగ్ జరిగింది. 1:2.8 రేషియోతో అనమోర్ఫిక్ ఫార్మాట్‌లో ఈ చిత్రాన్ని రూపొందించారు. సినిమాటోగ్రాఫర్ సుజిత్ వాసుదేవ్, ఎడిటర్ అఖిలేష్ మోహన్, ఆర్ట్ డైరెక్టర్ మోహన్‌దాస్, స్టంట్ డైరెక్టర్ స్టంట్ సిల్వా, క్రియేటివ్ డైరెక్టర్ నిర్మల్ సహదేవ్, మ్యూజిక్ డైరెక్టర్ దీపక్ దేవ్ ఈ చిత్రానికి ప్రధాన ఆకర్షణ కానున్నారు.జనవరి 26న రిపబ్లిక్ డే సందర్భంగా రిలీజ్ చేసిన టీజర్ అందరినీ ఆశ్చర్యపరిచింది. ఫిబ్రవరి 9న సినిమాలోని పాత్రను పరిచయం చేస్తూ వదిలిన గ్లింప్స్ అందరినీ మెప్పించింది. ఆశీర్వాద్ సినిమాస్, లైకా ప్రొడక్షన్స్ యూట్యూబ్ ఛానెల్‌లలో గత కొన్ని రోజులుగా సినిమాలోని అన్ని పాత్రలను రివీల్ చేస్తూ వదిలిన గ్లింప్స్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఫిబ్రవరి 26న ఖురేషి-అబ్రహం అలియాస్ స్టీఫెన్ నేడుంపల్లిగా మోహన్‌లాల్ పాత్రను గ్రాండ్‌గా రివీల్ చేయడంతో అభిమానులలో అంచనాలను మరింత పెంచింది.
మలయాళం, తమిళం, తెలుగు, హిందీ, కన్నడ భాషల్లో ఈ చిత్రాన్ని మార్చి 27న గ్రాండ్‌గా రిలీజ్ చేయబోతోన్నారు. ఈ హై ఆక్టేన్, స్టైలిష్ యాక్షన్ ఎంటర్టైనర్ కోసం అభిమానులంతా ఎంతో ఆసక్తితో ఎదురుచూస్తున్న సంగతి తెలిసిందే.

# నటి హానీ రోజ్ పై తీవ్ర ఆరోపణలు నటి ఫరా శిబిలా

నటసింహం నందమూరి బాలకృష్ణ నటించిన వీరసింహారెడ్డి సినిమాతో ఒక్కసారిగా తెలుగు ప్రేక్షకుల మనసులో స్థానం సంపాదించుకుంది హాట్ బ్యూటీ హనీరోజ్. మలయాళ ఇండస్ట్రీకి చెందిన ఈ ముద్దుగుమ్మ గతంలో తెలుగులో సినిమాలు చేసింది. కానీ అంతగా గుర్తింపు తెచ్చుకోలేదు. ఆతర్వాత మలయాళం పైనే ఎక్కువ దృష్టి పెట్టింది. అక్కడ వరుసగా సినిమాలు చేసి క్రేజ్ తెచ్చుకుంది. మలయాళంలో హనీ రోజ్ చాలా పాపులర్ నటి. వీరసింహారెడ్డి సినిమా తర్వాత ఈ ముద్దుగుమ్మ మరో సినిమా అనౌన్స్ చేయలేదు. చాలా రోజుల తర్వాత హనీ రాచెల్ అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా మలయాళంతో పాటు పలు భాషల్లోనూ విడుదల కానుంది. సినిమాలే కాకుండా సోషల్ మీడియాలో కూడా చాలా యాక్టివ్‌గా ఉంటుంది ఈ బ్యూటీ. హనీ రోజ్ చేసిన అన్ని ఫోటోషూట్‌లు నెట్టింట తెగ చక్కర్లు కొడుతున్నాయి. అంతే కాదు ఈ అమ్మడు సినిమాలతో కంటే షాపింగ్ మాల్స్ ఓపినింగ్స్ తోనే కాలం గడిపేస్తోంది. ఇదిలా ఉంటే తాజాగా హనీ రోజ్ పై ఓ నటి తీవ్ర ఆరోపణలు చేసింది. హనీరోజ్ తప్పుడు దారిలో డబ్బులు సంపాదిస్తుందని ఆమె ఆరోపించింది. ఇంతకూ ఆమె ఎవరంటే ఫరా శిబిలా. నటి ఫరా శిబిలా హనీరోజ్ గురించి మాట్లాడుతూ.. మనపై మనకు నమ్మకం ఉండాలి.అప్పుడే ముందడుగు వేయాలి. ఎవరైనా సరే ప్రతిభను నమ్ముకోవాలి కానీ శరీరాన్ని కాదు. ఇక హనీ రోజ్ ఇప్పుడు శరీరాన్ని చూపిస్తూ డబ్బు సంపాదిస్తోంది అంటూ చెప్పుకొచ్చింది. హనీరోజ్ డ్రస్సింగ్ గురించి నేను మాట్లాడటం లేదు. కానీ ఆమె ఫోటో షూట్స్ లో రకరకాల ఫోజులు ఇస్తూ ఫోటోలు దిగుతుంది. రకరకాల యాంగిల్స్ లో తీసిన ఫోటోలను, వీడియోలను ఆమె స్వయంగా షేర్ చేస్తోంది. ఇన్‌స్టాగ్రామ్ లో అందరూ కూడా తమ శరీరాలను చూపిస్తూ ఎగ్జిబిషన్ పెట్టేస్తున్నారు. హనీరోజ్ కూడా అదే చేస్తుంది అని ఆమె ఆరోపించింది. హనీరోజ్ అమాయకురాలు కాదు. ఆమెకు అన్ని తెలుసు. శరీరాన్ని చూపిస్తూ డబ్బు సంపాదించడం అనేది తప్పు అని నా అభిప్రాయం అని తెలిపింది. మరి దీని పై హని రోజ్ ఎలా స్పందిస్తుందో చూడాలి.



Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756